


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 06-08-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 284 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అఖండ భారతావనిలో

# 370 రద్దు చారిత్రాత్మకం

- ఆర్టికల్ 370, 35 (ఏ) రద్దు
- అసెంబ్లీతో కూడిన కేంద్ర పాలిత ప్రాంతంగా జమ్ము-కశ్మీర్
- అసెంబ్లీ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా లద్దాఖ్
- బిల్లు ప్రవేశపెట్టిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- బిల్లుకు తక్షణ ఆమోదం తెలిపిన రాష్ట్రపతి




న్యూఢిల్లీ: జమ్ము కశ్మీర్‌కు సంబంధించి కీలక పరిణామాలు వేగంగా చోటు చేసుకొన్నాయి. ఆర్టికల్ 370ను రద్దు , 35(ఏ) రద్దు , రాష్ట్ర విభజన అంశాలు ఏకకాలంలో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. దీంతో సభలో ఒక్కసారిగా గందరగోళం చెలరేగింది. అదే సమయంలో ఆర్టికల్ 370 రద్దు చేస్తూ రాష్ట్రపతి వెనువెంటనే ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం జమ్ము కశ్మీర్ అసెంబ్లీలో భారత రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుంది. ఆర్టికల్ 370 (3)తో జమ్ముకశ్మీర్ లెజిస్లేటివ్ అసెంబ్లీగా మారుతుంది. దీంతో జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో బిల్లులు రాష్ట్రపతి అమోదానికి పంపించే అవకాశం ఏర్పడింది.

**రాష్ట్ర విభజన..**

జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ఉమ్మడి జమ్ముకశ్మీర్‌ను జమ్ము-కశ్మీర్, లద్దాక్ ప్రాంతాలుగా విభజించారు. వీటిల్లో జమ్ము-కశ్మీర్ అసెంబ్లీతో కూడిన కేంద్రపాలిత ప్రాంతం కాగా.. లద్దాఖ్ అసెంబ్లీ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించింది.

**జమ్ము కశ్మీర్‌ను దేశంతో అనుసంధానించాం: అమిత్ షా**

జమ్ము కశ్మీర్‌ను తాము మిగిలిన దేశంతో అనుసంధానించామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. భారత రాజ్యాంగం మొత్తం జమ్ము కశ్మీర్‌లో అమలవుతుందన్నారు. మూడు కుటుంబాలు కలిసి జమ్ముకశ్మీర్‌ను దోచుకొన్నాయన్నారు. గులాం నబీ ఆజాద్ చెప్పినట్లు 370 చారిత్రాత్మకం అంటున్నారు.. నేను ఆ విషయంలోకి వెళ్లడంలేదు. నేను చెప్పే అంశాలు చరిత్రాత్మకమైనవి. 370 కారణంగా కశ్మీర్‌కు చెందిన చాలా కుటుంబాలు అక్కడ దరిద్రంలో జీవిస్తున్నాయి. దీనిని అడ్డం పెట్టుకొని కొన్ని కుటుంబాలు అక్కడి ప్రజలను దోచుకొన్నాయి. మహారాజ హరిసింగ్ చేత భారత్‌లో కలుపుతూ అంగీకార పత్రంపై సంతకం చేశారు. అప్పట్లో ఆర్టికల్ 370 లేదు. ఆ తర్వాత వచ్చింది. ఆర్టికల్ 370 జమ్ము కశ్మీర్‌ను భారత్‌తో మమేకం కానివ్వలేదు. కశ్మీర్‌ను అడ్డం పెట్టుకొని కొన్ని పార్టీలు ఓట్ బ్యాంక్ రాజకీయాలు చేశాయి. మోదీ ప్రభుత్వానికి ఆ అవసరం లేదు. సభ్యులు అందరూ చర్చించాలి. ఆర్టికల్ 370 వచ్చాకే కశ్మీర్‌లో అరాచకాలు మొదలయ్యాయి. కశ్మీర్‌లో దళితులకు రిజర్వేషన్లు దక్కలేదనే విషయం దేశానికి తెలియాలి. కశ్మీర్‌లోకి వెళ్ళే అత్యధిక నిధులు ఎక్కడికి పోతున్నాయో చర్చించాలి. నేను ప్రతి దానికి సమాధానం ఇస్తాను. ఆర్టికల్ 370 తొలగించడంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం కాకూడదని అమిత్ షా పేర్కొన్నారు.



## 370 రద్దు సంతోషకరం



దిల్లీ: జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే అధికరణ 370ని రద్దు చేయడంపై భాజపా అగ్రనేత అద్వానీ స్పందించారు. ఆర్టికల్ 370 రద్దు సంతోషకరమైన విషయమన్నారు. జాతీయ సమగ్రత బలోపేతం దిశగా ఇదో గొప్ప ముందడుగని అభివర్ణించారు. ఆర్టికల్ 370 రద్దు భాజపా మూల సిద్ధాంతాల్లో ఒకటని.. జనసంఘ్ రోజుల నుంచే ఈ ప్రతిపాదన తరువాయి 2లో..

## మోదీ, అమిత్‌షాకు హ్యాట్సాఫ్

న్యూఢిల్లీ: జమ్ము కశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించే 370 అధికరణను రద్దు చేస్తూ మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయంపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీకి, హోం మంత్రి అమిత్‌షాకు హ్యాట్సాఫ్ చెబుతున్నట్లు రాజ్యసభలో విజయసాయి వ్యాఖ్యానించారు. కశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం తరువాయి 2లో..



## రాష్ట్రాల్లోని పరిస్థితులపై ఆరా

### ముఖ్యమంత్రులతో మోదీ ఫోన్లో ప్రసంగం



దిల్లీ: కశ్మీర్‌పై కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ విషయాన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా ఫోన్ చేసి తెలియజేస్తున్నారు. రాష్ట్రాల్లోని పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. ఈ నేపథ్యంలో బిహార్, ఉత్తర్రపదేశ్ సహా దేశంలోని పలు సున్నిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అలాగే సోమవారం తరువాయి 2లో..

## స్వతంత్ర భారతం పరిపూర్ణమైంది



ముంబయి: జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే హర్షం వ్యక్తంచేశారు. జమ్ముకశ్మీర్‌ను విభజిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్వతంత్ర భారతం అన్న మాట ఇవాళ పరిపూర్ణమైందన్నారు. కేంద్రం తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయంతో దివంగత నేతలు వాజ్‌పేయీ, బాల్ ఠాక్రే స్వప్నం తరువాయి 2లో..

## భారత్ నిర్ణయం ఆమోదయోగ్యం కాదు



ఇస్లామాబాద్: జమ్మూ కశ్మీర్‌ను రెండుగా విభజించాలన్న భారత్ నిర్ణయంపై పాకిస్థాన్ తొలి ప్రకటన చేసింది. భారత్ ఏకపక్షంగా తీసుకునే ఏ నిర్ణయాలు కశ్మీరీల జీవితాలను బాగు పరచలేవని పాక్ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్‌కు సంబంధించి భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై స్పందించిన ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వ నిర్ణయం కశ్మీరీలకు, పాకిస్తానీయులకు ఆమోదయోగ్యం కాదన్నారు. భారత్ తరువాయి 2లో..

## 'ముంపు' సహాయమందించాలి

- గోదావరి వరదలపై సమీక్ష
- సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి
- సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి



అమరావతి: గోదావరి వరదలు, ఉభయగోదావరి జిల్లాల్లో పరిస్థితులపై ముఖ్యమంత్రి వైయస్.జగన్ తన నివాసంలో సమీక్షించారు. ముంపు బాధితులకు ఉదారంగా సహాయం అందించాలని ఆదేశించారు. నిత్యావసర వస్తువుల పంపిణీ విషయలో ఆలస్యం చేయవద్దని అధికారులను ఆదేశించారు. హోంమంత్రి సుచరిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీసుబ్రహ్మణం, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ధవళేశ్వరం వద్ద 2, 3వ ప్రమాద స్థాయి హెచ్చరికలు దాటినప్పుడే దేవీపట్నం మండలంలోని గ్రామాలు ముంపునకు గురవుతాయని, కానీ ఇప్పుడు ఒకటో ప్రమాద స్థాయికి చేరకముందే ముంపునకు గురయ్యాయని తరువాయి 2లో..




## కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



దిల్లీ: జమ్ముకశ్మీర్ అంశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని తెదేపా స్పష్టం చేసింది. ఈ మేరకు తెదేపా ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ రాజ్యసభలో మాట్లాడారు. జమ్ముకశ్మీర్ ప్రజలు సంతోషంగా జీవించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సమానహక్కులు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. గత ఆరు దశాబ్దాలుగా కశ్మీరీల ఆశలు, ఆకాంక్షలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని.. కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో వారికి ఇకపై తరువాయి 2లో..



# వివిధ రకాల పాన్ మహల్



విశాఖపట్నం : లాసెన్స్‌బే కాలనీ, బస్టాప్ సమీపంలో శ్రీసాయి మురళీ పాన్‌మహల్‌ను సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్య క్షుడు పోతనరెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా శ్రీసాయి మురళీ పాన్‌మహల్ యజమాని నక్కా మురళీకృష్ణ మాట్లాడుతూ తమవద్ద 60రకాల కిల్లీలు విక్రయిస్తున్నట్లు తెలిపారు. స్పెషల్ మితాయి, కుల్ఫీ, చాక్లెట్, ఖర్జూరం, సాఫ్రాన్, ఐస్ పాన్‌లు 60రకాలు విక్రయి స్తున్నట్లు తెలిపారు. వెంకోజీపాలెం, ఎన్‌హెచ్-5, లీలామహల్ జంక్షన్ వద్ద కూడా తమ బ్రాంచీలు వున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక



దేవరాపల్లి : చేతి వృత్తిదారులు మాదిరిగానే తమకు ఆర్థిక సాయం అందించి తోడ్పడాలని మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని ద్రోణంరాజు ఆడిటోరియంలో సోమవారం మండల విశ్వబ్రాహ్మణుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు పలు సమస్యల పట్ల చర్చించి వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా సంఘం ఆదేశాల మేరకు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘం గౌరవ అధ్యక్షులుగా కాకినాడ సిద్ధు ,అధ్యక్షులుగా మునుభర్తీ ఆచారి ,కోశాధికారిగా తామరపల్లి అప్పలాచారి, సహాయ కార్యదర్శి చప్పా సత్యనారాయణ, ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సమావేశం అనంతరం ద్రోణంరాజు ఆడిటోరియం నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి తమ సమస్యలను పరిష్కారం కోసం స్పందనలో ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, తహశీల్దార్ జె. రమేష్ బాబుకు మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావుకు వినతి పత్రాలు అందజేశారు.

## సమాజాన్ని మార్గనిర్దేశన చేసేవారే గురువులు

డి.ఐ.జి. ఎల్.కె.వి.రంగారావు ఐ.పి.ఎస్.



విశాఖపట్నం : శిష్యుల మనసెరిగి భోధించే వారే నిజమైన గురువు కాగలరు అని విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి., అన్నారు. ఈ నెల ఒకటిన ఈనాడు ప్రధాన సంచికలో గురువుకు గుర్తిండి పోయేలా అనే శీర్షికన వెలువడిన స్ఫూర్తిధాయక కథనానికి డి.ఐ.జి స్పందించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు వినూత్నంగా వీడ్కోలు ఇవ్వాలని తలంపు పిల్లలకు రావడం ఒకఎత్తు అయితే గురువు దంపతులను ఎడ్లబండిపై కూర్చోపెట్టి తమ బడి వరకు తమ చిట్టి భుజాలపై మోసుకుని వచ్చిన వారి చిన్నారిమనసులలో గురువుకు గల స్థానం ఏమిటో ప్రపంచానికి తెలియజేసిన తీరు అద్భుతం. గరుగుబిల్లి మండలం, నాగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు దూసి రామ్ ప్రసాద్, ఇటీవల ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని విధ్యార్థులు వినూత్నంగా నిర్వహించారు. దీనిపై స్పందించిన డి.ఐ.జి., సమాజంలో ముఖ్యునిగా తాను గురువును అంతేరీతిన సత్కరించాలని తలంపుతో ఈ శనివారం విశాఖలోని తన కార్యాలయములో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయ దంపతులను ప్రత్యేకంగా పిలిపించి గౌరవ సత్కారం చేశారు. ఇలాంటి ఉపాధ్యాయులు సేవలు సమాజానికి మరింత అవసరం ఉందని కొనియాడారు. తెలుగు భాషపై మక్కువతో కవుల పద్యాలు, గేయాలను అడిగి తెలుసుకున్నారు. తెలుగు భాషకు ఇటువంటివారు నిఘంటు వులుగా తెలుగు చరిత్రలో మిగిలిఉంటారని కొనియాడారు.

## బ్రిడ్జి పరిశీలన:ఐడిడిఏ పిఓ



అనంతగిరి : అనంతగిరి మండలంలో సోమవారం పాడేరు ఐటిడిఎ పిఓ డీకే బాలాజీ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా అనంతగిరి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఏటిడబ్ల్యూ ఆఫీస్‌ని పరిశీలించారు. అలాగే అనంతగిరి కొత్తవలస పాఠశాలలో 22 లక్షలతో నిర్మాణం అవుతున్న గోడను పరిశీలించారు. అనంతగిరి గ్రామంలో కోటి రూపాయలతో నిర్మితమవుతున్న బ్రిడ్జిని పరిశీ లించి మూడు పనులు శర వేగంగా చేయాలని అనంతగిరి గిరిజన సంక్షేమ శాఖ ఏఈపిని ఆదేశించారు.

## కరుణ రస సముద్రుడు జంధ్యాల పాపయ్యశాస్త్రి

- గుమ్మా నాగమంజరి



విజయనగరం: కరుణ రస సముద్రుడు జంధ్యాల పాపయ్యశాస్త్రి అని శృంగవరపుకోటకు చెందిన ప్రముఖ రచయిత్రి గుమ్మా నాగ మంజరి అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జంధ్యాల పాపయ్యశాస్త్రి జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం శారదా విద్యాపీఠ్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ కరుణశ్రీ అనే కలంపేరుతో ఉదయశ్రీ, విజయశ్రీ, పుష్పవిలాపం, కుంతీకుమారి వంటి అపురూపమైన రచనలు అందించిన తెలుగుజాతి మణిపూస జంధ్యాలకు తిరుపతికి చెందిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిందని అన్నారు. మరో వక్తగా పాల్గొన్న మహారాజా డిగ్రీ కళాశాల తెలుగు విభాగానికి చెందిన డాక్టర్ ఆర్ శశికళ మాట్లాడుతూ తెలుగు సాహితీ కీర్తి శిఖరం జంధ్యాల అని ఆయన రాసిన లలిత సుగుణజాల తెలుగుబాల పద్యాలు నేటి తరానికి నేర్పవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో తొలుత ప్రముఖ రచయిత, గాయకుడు కాగుపాటి నారాయణమూర్తి పాపయ్యశాస్త్రి రాసిన పుష్పవిలాపం, కుంతీకుమారి గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా రచ యిత్రి గుమ్మానాగమంజరిని సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణలు ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో సమితి సలహాదారు ఎం సుభద్రాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాశీపురం పాల సంఘం డైరెక్టర్లు ఏకగ్రీవం



దేవరాపల్లి : మండలంలోని కాశీపురం విశాఖ డెయిరీ పాల సంఘం డైరెక్టర్లుగా దుబ్బిరెడ్డి మారునాయుడు, డెక్క అమ్మతల్లి నాయుడు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాశీపురంలోని పాల సంఘం కార్యాలయంలో సోమవారం పాల సంఘం డైరెక్టర్ల ఎన్నిక జరిగాయి డెయిరీ సూపర్వైజర్ సి. రమేష్, స్థానిక ఎస్సై పి. నర సింహమూర్తి, ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు ప్రశాంతంగా ప్రశాం తంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ సిపికి చెందిన ఇద్దరు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారి ఎన్నిక పట్ల స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు చలుమూరి చంద్రమోహన్, దాసరి గోపి, దాసరి మంగు నాయుడు,వళ్లనాయుడు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## మోదీ, అమిత్‌షాకు హ్యాట్సాఫ్

చూపే దిశగా అడుగులు పడ్డాయని ఆయన చెప్పారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయానికి తమ పార్టీ మద్దతు, జగన్మోహన్‌రెడ్డి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ దేశంలో రెండు రాజ్యాంగాలు ఎందుకు ఉండాలని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి రెండు జాతీయ పతాకాలు ఎందుకు ఉండాలని నిలదీశారు. కశ్మీరీ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే ఒక పాకిస్థానీ భారత పౌరుడు ఎలా అవుతాడని ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

## 370 రద్దు సంతోషకరం

ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఆయన అభినందనలు తెలిపారు. జమ్ముకశ్మీర్, లద్దాఖ్‌లో శాంతి, సుఖ సంతోషాల దిశగా ఇదో చరిత్రాత్మక నిర్ణయమని అద్వాణీ వ్యాఖ్యానించారు.

## కశ్మీర్‌పై కేంద్రం కీలక నిర్ణయం

సాయంత్రం కేంద్ర హోంశాఖ ప్రధాన కార్యదర్శి కశ్మీర్‌కు వెళ్లి పరిస్థితిని సమీక్షించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు సూచించింది. అన్ని రాష్ట్రాలకు అప్రమత్తత హెచ్చరికలు జారీ చేశారు. ఈ తరుణంలో కశ్మీర్ లోయకు బలగాల మోహరింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. కశ్మీర్ లోయకు వాయుమార్గంలో పారామిలిటరీ బలగాలను తరలించారు. యూపీ, ఒడిశా, అసోం, ఇతర ప్రాంతాల నుంచి బలగాలను తీసుకెళ్తున్నట్లు సమాచారం.

జమ్ముకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కేంద్రం రద్దు చేసిన విషయం తెలిసిందే. అధికరణ 370రద్దు తక్షణమే అమలులోకి వస్తుందని అమిత్ షా ప్రకటించారు. అలాగే జమ్ము-కశ్మీర్‌ను అసెంబ్లీతో కూడిన కేంద్రపాలిత ప్రాంతంగా.. లద్దాఖ్‌ను చట్టసభలేని కేంద్ర పాలిత ప్రాంతంగా విభజించారు.

28 రాష్ట్రాలు, 9 కేంద్రపాలిత ప్రాంతాలు..

జూన్ 2, 2014కి ముందు 28గా ఉన్న రాష్ట్రాల సంఖ్య తెలంగాణ ఏర్పాటుతో 29కి చేరింది. ఇప్పుడు ఆ సంఖ్య మళ్లీ 28కి చేరింది. జమ్ముకశ్మీర్‌ను విభజిస్తూ కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో రాష్ట్రాల సంఖ్య తగ్గి కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య పెరిగింది. జమ్ముకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు ప్రాంతాలుగా విభజిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం రాజ్యసభలో ప్రకటించారు. జమ్ము-కశ్మీర్ చట్టసభతో కూడిన కేంద్రపాలిత ప్రాంతంగా.. ఇప్పటి వరకు కశ్మీర్‌లో 22 జిల్లాలు ఉండేవి. వాటిని జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ రీజియన్లుగా వ్యవహరించేవారు. కాగా, జమ్ములో 10 జిల్లాలు, కశ్మీర్‌లో 10, లద్దాఖ్‌లో రెండు జిల్లాలు ఉండేవి. తాజా కేంద్రం నిర్ణయంతో లెహ్, కార్గిల్ జిల్లాలతో కూడిన లద్దాఖ్ రీజియన్ చట్టసభలేని కేంద్రపాలిత ప్రాంతంగా మారనుంది. పది జిల్లాలతో కూడిన కశ్మీర్‌ను మరో పది జిల్లాలతో కూడిన జమ్ముతో కలిపి చట్టసభతో కూడిన కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు.

జమ్ముకశ్మీర్ పునర్విభజన బిల్లును సోమవారం రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టారు. ఈ బిల్లు లోక్‌సభ ఆమోదానికి రానుంది. అలాగే వీటితో పాటు అధికరణ 370ని కేంద్ర రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

రాజ్యసభలో ఆర్టికల్ 370రద్దు బిల్లు..!

జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును సోమవారం రాజ్యసభ్యలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రతిపాదించారు. ఉదయం 11 గంటలకు మొదలైన రాజ్యసభ సెషన్‌లో ఆయన జమ్ముకశ్మీర్ రిజర్వేషన్ల సవరణ బిల్లుతోపాటు ఆర్టికల్ 370 రద్దు చేస్తామని ప్రకటించారు. దీంతో ప్రతిపక్షాలు ఒక్కసారిగా ఆందోళనకు దిగాయి. గందరగోళం మధ్య కొద్దిసేపు రాజ్యసభ టీవీ ప్రత్యక్ష ప్రసారాలను నిలిపివేశారు. రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ ద్వారానే ఈ బిల్లు రద్దు జరుగుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కశ్మీర్‌లో నియోజకవర్గ పునర్ వ్యవస్థీకరణ బిల్లు కూడా రాజ్యసభ ముందుకు వచ్చింది. వెనువెంటనే రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జమ్ముకశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మారుస్తూ ఆదేశాలు జారీ చేశారు.

### *కశ్మీర్ విభజనను కలలో కూడా ఊహించలేదు*

**రాజ్యసభలో కాంగ్రెస్ పక్షనేత గులాం నబీ ఆజాద్ వ్యాఖ్యలు**

ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం విపరీత నిర్ణయాలు తీసుకుంటోందని గులాం నబీ ఆజాద్ విమర్శించారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన అధికరణ 370ని రద్దు చేస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రతిపాదించిన బిల్లుపై రాజ్యసభలో జరిగిన వాడీవేడి చర్చలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు రాజకీయాలను మేం సహించం. రాజ్యాగంలోని అధికరణ 370 రద్దుతో 35ఏ, బి, నిబంధనలు కూడా రద్దయ్యాయి. జమ్ముకశ్మీర్ రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు. జమ్ముకశ్మీర్ భౌగోళికతనే ప్రశ్నార్థకం చేశారు. సున్నితమైన సరిహద్దులు జమ్ముకశ్మీర్‌తోనే ముడిపడి ఉన్నాయి. ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయాలు జమ్ముకశ్మీర్‌ను సంక్షోభంలోకి నెట్టేలా ఉన్నాయి. 370 రద్దువల్ల జమ్ముకశ్మీర్‌ను ఆర్థికంగా, సామాజికంగా ఖూనీ చేశారు. అన్ని రాజకీయ పార్టీలూ ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయంపై పోరాడాలిఅని విజ్ఞప్తి చేశారు.

## స్వతంత్ర భారతం పరిపూర్ణమైంది

నెరవేరినట్టు అయిందన్నారు. చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాకు ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు ఆదిత్య ఠాక్రే అభినందనలు తెలిపారు.

## 'ముంపు' సహాయమందించాలి

అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనికి కారణాలేంటో అధ్యయనం చేయాలని, తగు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. గడచిన 56 రోజుల్లోనే 500 టీఎంసీల జలాలు గోదావరి నదిద్వారా సముద్రంలోకి కలిసిపోయినట్టుగా అంచనావేశామన్నారు. వచ్చే 2 రోజులపాటు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి కొనసాగే అవకాశాలున్నాయని, మేడిగడ్డ వద్ద ప్రాణహిత నుంచి 4 లక్షల క్యూసెక్కుల నీరు అదనంగా వస్తుండడంవల్ల ఈ పరిస్థితి ఉంటుందన్నారు. గోదావరి పరీవాక ప్రాంతాల్లో ప్రస్తుతం వర్షాలు లేవని, వచ్చే వారంరోజులపాటు కూడా వర్షసూచన లేదని సీఎంకు చెప్పారు. 3రోజుల్లో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొంటాయని వివరించారు. వరద బాధిత ప్రాంతాల్లో సంబంధిత మంత్రులు పర్యటించాలని సీఎం ఆదేశించారు. సకాలంలో సహాయక చర్యలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంటు వ్యాధులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పశు వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటికి ఎలాంటి కొరత లేకండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జెరూసలెం పర్యటనను ముగించుకొని వచ్చిన సీఎం జగన్.. రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో హోంమంత్రి సుచరిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భారత్ నిర్ణయం ఆమోదయోగ్యం కాదు

ప్రభుత్వ ధోరణిని తిప్పికొట్టేందుకు వీలైనన్ని అన్ని మార్గాల్లోనూ ప్రయత్నిస్తామని ఆయన స్పష్టం చేశారు. కశ్మీర్‌కు రాజకీయపరమైన, దౌత్యపరమైన మార్గాల్లో మాత్రమే.. పరిష్కారం సాధ్యమని పాకిస్థాన్ నమ్ముతుందని ఇమ్రాన్‌ఖాన్ స్పష్టం చేశారు.

## కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

ఆ పరిస్థితి ఉండబోదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. జమ్ముకశ్మీర్ విభజనకు సంబంధించిన బిల్లులను రాజ్యసభలో ప్రవేశపెట్టిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు రవీంద్రకుమార్ అభినందనలు తెలిపారు. ఈ అంశంలో కేంద్రానికి తెదేపా మద్దతిస్తుందని చెప్పారు.

## స్పందనకు ఫిర్యాదుల వెల్లువ



గాజువాక: జోన్-5గాజువాక జీవీ యంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జోన్‌కు సంబంధించిన స్థానికులు పలు సమస్యల పరిష్కారం కోసం జోన్-5 జెడ్సీకి శ్రీధర్ ఫిర్యాదులను అందజేసారు. ప్రధానంగా విద్యుత్తు, త్రాగునీటి, టౌన్‌ప్లానింగ్, ఫించన్లు తదితర సమస్యలపై ఫిర్యాదులు అందజేసారు. జీవీయంసీ 62వ వార్డు వియ్యపువానిపాలెం గ్రామానికి చెందిన గోవింద్ అనే వికలాంగుడు గత 5సం. ఫించను అందలేదని, దీనిపై కలెక్టరు కార్యాలయంలోని అధికారులకు ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాకపోవడంతో జనసేన నాయ కులు జాగారపు శ్రీను ఆద్వర్యంలో జెడ్సీకి ఫిర్యాదు చేసారు. తక్షణమే సమస్యను పరిష్కరించి వికలాంగుడిని ఆదుకోవాలని జెడ్సీని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోలరౌతు వెంకటరమణ, ఉంగరం శ్రీను, గుంటూరుమూర్తి, నాయుడు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్ పూడిమడక మత్స్యకారులతో చేసుకున్న

## ఒప్పందాన్ని అమలు చేయాలి

*- వెంటనె మిగిలిన ప్యాకేజిలను పంపిణి చేయాలి*



అచ్యుతాపురం : బ్రాండిక్స్ పూడిమడక మత్స్యకారులతో ( జేఏసీ కమిటి)చేసుకున్న ఒప్పందం ప్రకారం 3000 రేషన్ కార్డులలో మిగిలిన 370 మందికి వెంటనె ప్యాకేజి పంపిణి చెయ్యాలని జేఏసీ కమిటి సభ్యులు , మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు ,మేరుగు అప్పలనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం వారు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యలయంలో వినతిపత్రం అందజేశారు . వినతిపత్రం అందజేసిన వారిలో మేరుగు అప్పలరాజు తదితరులు ఉన్నారు .

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన కె.కె.రాజు

34 వార్డు చెందిన కె.శ్రీరామ్మూర్తి అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నరు వీరికి ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి సహకారం అందించాల్సిందిగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ను ఆశ్రయించారు. ఈ విషయంపై తక్షణమే స్పందించి కె.శ్రీరామ్మూర్తి కి 1.60,000 ముఖ్య మంత్రి సహాయనిధి మంజూరు అయ్యేలా కృషి చేసారు. ఈ ఎల్ ఓ సి ను సోమవారం కె.శ్రీరామ్మూర్తి కి కె కె రాజు అందజేశారు.



# ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభం



భీమునిపట్నం: భీమిలి రూరల్ మండంలోని కాపులుప్పాడలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ నిధులు (12:50లక్షల)తో ఏర్పాటు చేసిన ఆర్.ఓ ప్లాంట్‌ను భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్ ప్రారంభించారు. వారితో పాటు కోరాడ లక్ష్మణ్ కుమార్, టి ఎస్ ఆర్ ట్రస్ట్ బాషా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# కోర్టు కేసులకు కౌంటర్లు త్వరగా ఇవ్వాలి

**అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ఈ.ఎస్.ఐ కార్డులివ్వాలి .. విఎంఆర్డిఏ కమిషనర్ పి.కోటేశ్వర రావు**

విఎంఆర్డిఏ: ప్రజలకు విఎంఆర్డిఏ సేవలపట్ల నమ్మకంకలిగేలా పనిచేయాలని విఎంఆర్డిఏ కమిషనర్ పి.కోటేశ్వర రావు తెలిపారు. విఎంఆర్డిఏ అడ్మినిస్ట్రేషన్ విభాగ ఆధికారులతో సోమవారం ఆయన సమీక్షించారు . ఎస్టాబ్లిష్మెంట్ వివరాలను, పరిపాలన విభాగం ద్వారా చేపడుతున్న పనులపై సెక్రెటరీ కమిషనర్ కు వివరించారు. విఎంఆర్డిఏ వేలం ద్వారా విక్రయించిన గృహాలు, ప్లాట్ల వివరాలను , వాటిలో నున్న లావాదేవీలు, కోర్ట్ కేసులు, దాకమర్రి, రేడియంట్, ఎంబియన్స్ తదితర ప్రాజెక్టుల గురించి వివరించారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఈ.ఎస్.ఐ కార్డులను ఇవ్వాలని, ఉద్యోగులందరికి రిటైర్మెంట్ బెనెఫిట్స్ సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. ఎస్టేట్, ప్లానింగ్, అడ్మినిస్ట్రేషన్, ఇంజనీరింగ్ విభగాలకు సంబంధించి పలు కోర్ట్ లలో పెండింగ్ లో ఉన్న కేస్ ల వివరాలను కమిషనర్ ఆరా తీశారు. మొత్తం కేస్ లు ఏ ఏ స్థాయిలో ఉన్నాయో, తదుపరి చేపట్టవలసిన చర్యలు ఎమున్నాయో వివరాలను రెండు రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. ఫైలింగ్ అయిన కేస్లకు కౌంటర్లు త్వరగా వేయాలని , కేస్ లను సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలని లీగల్ అధికారులకు సూచించారు. ప్లాట్ల విషయం లో విఎంఆర్డిఏ పై ఎంతో నమ్మకం తో ప్రజలు కొనుగోలుకోసం ముందుకు వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం , నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత మన పై ఉందని అన్నారు.



విఎంఆర్డిఏ పరిధి లో ప్రస్తుతం 592 షాపులు ఉన్నాయని, వారిలో 510 ప్రస్తుతం నడుస్తున్నాయని, ఇంకనూ 82 ఖాళీగా ఉన్నాయని సెక్రెటరీ తెలుపగా వాటిని త్వరలో ఆక్షన్ వేయడానికి చర్యలు చేపట్టాలనియన్నారు. కైలాసగిరి, విఎంఆర్డిఏ పార్క్, వై.ఎస్.ఆర్. పార్కులకు, టి.యు., సబ్మెరైన్ ప్రాజెక్టులకు అక్టోబర్, నవంబర్ నెలల్లో అధికంగా సందర్శకులు వస్తున్నారని, వారికి వినోదాన్ని అందించడానికి, ఆకర్షించుటకు ఇంకనూ మెరుగైన కార్యక్రమాలను రూపొందించాల్సి ఉందని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, మేనేజర్ భుజంగ రావు , అడ్మినిస్ట్రేటివ్ అధికారి లక్ష్మినారాయణ తదితరులు పోల్గొన్నారు.

# వర్శిటీ మెస్‌లలో ఆహార నాణ్యత పరిశీలన

**రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్**



ఆంధ్రవిశ్వదవిద్యాలయంః ఏయూ మెస్‌లకు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సోమవారం సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న టిఫిన్ తయారీ విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం టిఫిన్ నాణ్యత, రుచిని పరిశీలించారు. టిఫిన్, భోజన నాణ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలసి మెస్‌లో టిఫిన్ రుచిచూసారు. విద్యార్థులు నాన్యమై, రుచికరమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.

# పద్మశాలి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

**కోప్పల చారిటబుల్ ట్రస్ట్**



విశాఖపట్నంః పద్మశాలి విద్యార్థులకు గత 11 సంవత్సరాలుగా నగదు ప్రోత్సాహాలను ఇస్తున్న కోప్పల చారిటబుల్ ట్రస్ట్ సోమవారం స్థానిక బురుజు పేటలో ఉన్న శ్రీ భావనా ఋషీశ్వరుల దేవాలయం, కల్యాణ మండపంలో 10వ తరగతి ఉత్తమ శ్రేణి విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది. ట్రస్ట్ అధ్యక్షుడు ,ట్రస్ట్ సభ్యుడు పసగాడ అప్పారావు, పసగాడ శంకర్, కోప్పల హర్షవర్ధన్, దేవాలయం అధ్యక్షుడు చిన్ని అదిరాజు, కార్యదర్శి మూర్తి, డా. బేత సూర్య ప్రకాశ్, కీర్తిశేషులు డా. కొప్పల కొండలరావు కుటుంబ సభ్యులు అందచేశారు. సాయి పూజా ఫౌండేషన్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్‌లను అందచేశారు.

# అర్థశాస్త్ర విభాగాధిపతిగా శేషగిరి రావు

**వీసీ నుంచి ఉత్తర్వులు స్వీకరణ**



ఆంధ్ర విశ్వవిద్యాలయంః ఏయూ అర్థశాస్త్ర విభాగాధిపతిగా ఆచార్య వి.శేషగిరి రావు నియమితులయ్యారు. సోమవారం ఉదయం ఆయన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా ఉత్తర్వులు స్వీకరించారు. అనంతరం విభాగాధిపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

**స్నేహానికి కులం, మతం, ధనిక, పేద అడ్డు రావు**

**ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో**

# స్నేహితుల దినోత్సవం

భీమునిపట్నం: స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక పండిట్ నెహ్రూ హైస్కూల్‌లో ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కె.ఎస్.ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ స్నేహానికి కులం, మతం, ధనిక, పేద ఇవేవి అడ్డు రావనీ అన్నారు. స్నేహం ఎంత గొప్పదంటే భారతంలో కర్ణుడు, దుర్యోధనుడు చాలా గొప్ప స్నేహితులనీ, రామాయణంలో రాముడు, సుగ్రీవుడు, అదే విధంగా శ్రీకృష్ణుడు, కుచేలుడు చిన్న నాటి నుండి ఆడుతూ పెద్ద అయినప్పుడు కుచేలుడిని చిన్న చూపు చూడకుండా కుచేలుడు ప్రేమతో ఇచ్చిన అటుకులను తిన్నారనీ తెలిపారు.

సృష్టిలో గొప్పది స్నేహబంధమనీ తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

# వీసీ ప్రసాద రెడ్డికి అభినందనలు

**అభినందించిన ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్**



ఆంధ్రవిశ్వదవిద్యాలయంః ఏయూ ఉపకులపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని రాజ్యసభ పూర్వ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ అభినందించారు. సోమవారం ఉదయం వీసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# పూనిగట్టు తక్షణం నిర్మించాలి

భీమునిపట్నం: భీమిలి ప్రజల నీటి అవసరాలు తీర్చే ఆవశ్యకతను గూర్చి ఫోరం ఫర్ బెటర్ భీమిలి అధ్యక్షుడు రాజేటి బసవ కృష్ణమూర్తి అధ్యక్షతన తగరపువలసలో గల హోటల్ బ్లిస్‌లో సమావేశం నిర్వహించారు. భీమిలి నియోజకవర్గ ప్రజల దాహార్తి తీరాలంటే పూనిగట్టు నిర్మాణం తక్షణమే నిర్మించాలనీ డాక్టర్ ఎన్.ఎల్.రావు అన్నారు. ఇక్కడి ప్రజల నీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం పూని గట్టు నిర్మాణం వెంటనే జరగాలనీ చెప్పారు. 2001 నుండి చిట్టివలస జూట్ మిల్ కార్మికులు ఈ విషయంపై ఉద్యమిస్తున్నారనీ తెలిపారు.

సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి. శ్రీనివాస్ మాట్లాడుతూ భూమిలో మంచినీటి నిల్వలు తగ్గడం మూలంగా సముద్రం నుండి ఉప్పునీరు ఆ ప్రాంతాన్ని ఆక్రమిస్తుందని దానివలన ఇక్కడి బోర్లనుండి ఉప్పు నీరే వస్తుందని ఆ నీరు మొక్కలకి వేస్తే అవి చనిపోతున్నాయని , అలాగే గోదావరి జలాలను భీమిలి వరకు తీసుకురావాలని ఆయన చెప్పారు. సిపిఐ నాయకులు అల్లు బాబూరావు మాట్లాడుతూ తగరపువలస మరియు గుడివాడ లలో రెండు పూని గట్లు నిర్మించాల్సిన అవసరం ఉందని అది కూడా 30 అడుగుల లోతునుండి నిర్మించాలనీ అన్నారు. సిఐటియి నాయకులు ఆర్.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ అక్రమంగా ఇసుక త్రవ్వకాల మూలంగా ప్రస్తుతం ఉన్న పూనిగట్టు అంతరించిపోయిందని, త్వరితగతిన నిర్మాణం జరిగితే ఇక్కడి ప్రజలకు నీటి కొరత తీరుతుందనీ తెలిపారు. తెలుగుదేశం నాయకులు దేవుళ్ళు



మాట్లాడుతూ పూనిగట్టుకోసం పోరం ఫర్ బెటర్ భీమిలి ఏ కార్యక్రమం చేపట్టినా తమ పార్టీ మద్దతు ఉంటుందనీ అన్నారు. ఫోరం ఫర్ బెటర్ భీమిలి అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ విషయం అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పూనిగట్టు నిర్మాణానికి కృషిచేస్తామనీ అన్నారు.

ఫోరం ఫర్ బెటర్ భీమిలి ఉపాధ్యక్షులు వెంపాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతమెన్నడూ లేనిది ఈ ఏడాది భీమిలి నియోజకవర్గంలో చాలా నీటికొరత ఏర్పడిందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నీరే దొరకక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు. కార్యదర్శి ఏలూరి రాంబాబు, పీపుల్ పవర్ అసోసియేషన్ సభ్యులు భాస్కర్. ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్లతో సమాజప్రగతి

- మాజీ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు
- మూడు రోజుల క్రికెట్ టోర్నీ ప్రారంభం



విశాఖపట్నం : సమాజ ప్రగతిలో ఫోటోగ్రాపర్లు, వీడియోగ్రాఫర్స్ కీలకపాత్ర పోషిస్తున్నారని బాజపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రాఫీదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఎసిఎ-విడిసిఎ "బి" మైదానంలో జిల్లా ప్రొఫెషనల్, వీడియోగ్రాఫర్స్ మూడు రోజుల క్రికెట్ టోర్నీని విష్ణుకుమార్ రాజు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. తాను ఎసిఎ-విడిసిఎ స్టేడియంను నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నామన్నారు. ఎమ్మెల్యేగా పనిచేసిన ఐదేళ్ళ కాలంలో ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవలందించానన్నారు. ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికి ప్రజల ఆదరణ మాత్రం పొందగలుగుతున్నామన్నారు. గౌరవ అతిధిగా హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతీ ఏటా క్రమం తప్పకుండా ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవవేడుకలను నిర్వహించకోవడం అభినందనీయమన్నారు.

ప్రతీ ఒక్కరూ సేవా భావం కలిగి వుండాలన్నారు. ఫోటోగ్రాపర్లు, వీడియోగ్రాఫర్లు బీమా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాల నిర్వహణకు అసోసియషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అధ్యక్ష, కార్యదర్శిలు బెహరా కృష్ణప్రసాద్, జివి ఆనంద్‌లు సభ్యుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కోశాధికారి రెడ్డి, విడిసిఎ జాయింట్ సెక్రటరీ రాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు, కాసేపు క్రికెట్ ఆడి అలరించారు. తదుపరి వారిని ఘనంగా సత్కరించారు.

# జ్యూట్ మిల్లు తెరిపించాలనీ ర్యాలీ ,రాస్తారోకో



భీమునిపట్నం: సిఐటియు, మెకానికల్ వర్కర్స్ ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించి. అక్కడ బైఠాయించారు. మమ్మల్ని సంప్రదించకుండా తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని చిట్టివలస జ్యూట్ మిల్లును వెంటనే తెరిపించాలనీ . ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ ఒకొక్క కార్మికునికు సుమారు రూ.7లక్షల నష్టపరిహారం రావలసి ఉందని, కాని ఇటీవల జరిగిన ఒప్పందం లో కేవలం రూ. 27,500 కు ఒప్పు కున్నట్లు చెప్పారు. ఇదేమీ న్యాయం గా లేదనీ వాపోయారు. కార్మికుల బతుకులతో ఆడుకోవద్దనీ అన్నారు. ఈవిధంగా చేసి కార్మికులను క్వార్టర్స్ నుంచి వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కార్మికులకు రావలసిన మొత్తం పూర్తి స్థాయిలో ఇవ్వా లని తెలిపారు. అనంతరం రోడ్ మీదే బైటాయించారు. దాంతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. దాంతో సిఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేయడంతో ఆప్రాంతం కొంత సేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. 42మంది నాయకులను అరెస్ట్ చేసి విడుదల చేసారు.

## 16న రత్నగిరి పై ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఈ సంవత్సరం మూడవ శుక్రవారం అనగా 16-8-2019న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు కొండపైన శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపము,నైరుతి వాయువ్య మండపము నందు శ్రీ వరలక్ష్మి దేవి వ్రతములు ప్రారంభమవుతాయి.కావున వరలక్ష్మి దేవి వ్రతాలు నిర్వహించుకొనే భక్తులు కొబ్బరికాయ,అరటిపళ్ళు,పువ్వులు, గాజులు తమ వెంట తీసుకొని రావాలని,మిగిలిన పూజా సామగ్రిని దేవస్థానం సమకూరుస్తుందని దేవస్థానం అధికారులు తెలిపారు.

# సంప్రదాయ వైద్యానికి ఔషధ మొక్కలే ఆధారం

**గీతంలో ఐఐసిటి శాస్త్రవేత్త సురేష్‌బాబు**



సాగర్‌నగర్ : సంప్రదాయ వైద్య విధానాలకు ఔషధ మొక్కలే ఆధారమని, భారతదేశంలో లభించే 45 వేల రకాల ఔషధ మొక్కలలో ఇప్పటికి కేవలం 1500 మాత్రమే వివిధ చికిత్సలకు ఉపయోగించగలుగుతున్నామని కేంద్ర పరిశోధనా విభాగం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) సెంటర్ ఫర్ నేచురల్ ప్రొడక్ట్ శాస్త్రవేత్త డాక్టర్ కె.సురేష్ బాబు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు.

ప్రపపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచంలో ఒక బిలియన్ పైగా జనాభా వివిధ రోగాలకు నివారణగా ఔషధ మొక్కలను ఆశ్రయిస్తున్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో ఆయుర్వేదం, యునాని, సిద్ధ తదితర సంప్రదాయ వైద్య విధానాలలో ఔషధ మొక్కలు కీలకమని ఆయన తెలిపారు. దేశంలోని 212 గిరిజన తెగలు ఔషధ మొక్కలను వివిధ రూపాలలో ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. దేశం మొత్తం మీద వివిధ వాతావరణ పరిస్థితుల మధ్య 16 వ్యవసాయ మండలాలలో ఔషధ మొక్కలు పెరుగుతున్నాయని వీటిపై మరింత లోతుగా అధ్యయనం జరిపితే శక్తివంతమైన ఔషధాలు లభించగలవన్నారు. సముద్రం నుంచి సహితం వివిధ ఔషధాలను తయారు చేసే పరిశోధనలు దేశంలో ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ అనిమా సునీల్ దధిచి అధ్యక్షత వహించారు.

# రష్యా యువ సమ్మేళనానికి గీతం ఎన్‌సిసి కేడెట్ ఎంపిక



సాగర్‌నగర్ : రష్యాలో ఈ నెలలో జరగనున్న అంతర్జాతీయ యువ సమ్మేళనానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్‌సిసి కెడెట్, బయోటెక్నాలజీ తృతీయ సంవత్సరం విద్యార్థిని స్వాతి సమంతారే ఎంపికయ్యారు. నేషనల్ కేడెట్ కాప్స్ (ఎన్‌సిసి) ఏటా దేశంలోని ప్రతిభావంతులైన ఎన్‌సిసి కేడెట్‌లను ఈ యువజన సమ్మేళనానికి ఎంపిక చేస్తుంది. రష్యా యువజన సమ్మేళనానికి ఎంపికయిన స్వాతి సమంతారే ఈ ఏడాది న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్‌డే పెరేడ్‌లో పాల్గొనడంతో పాటు పలుమార్లు ఉత్తమ ఎన్‌సిసి కేడెట్‌గా ఎంపికయింది. ఈ నెల 9వ తేదీన రష్యాకు బయలుదేరి వెళ్లనుంది.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఎన్‌సిసి కేడెట్‌కు అంతర్జాతీయ యువ సమ్మేళనంలో పాల్గొనే అవకాశం రావడం వరుసగా ఇది రెండవ సారి కావడం విశేషం.

ఎంపికయిన విద్యార్థిని స్వాతి సమంతారేను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, ఎన్‌సిసి గీతం మహిళా విభాగం ఆఫీసర్ డాక్టర్ పరిమళ వేణు అభినందించారు.

# నేటినుంచి పేపర్ కవర్‌లలో అప్పన్న లడ్డూ

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం లో నేటినుంచి అప్పన్న లడ్డూ ప్రసాదాన్ని పేపర్ కవర్ లలో భక్తులకు దేవస్థానం అందించనుంది. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో వీటిని వినియోగించనున్నారు గతకొన్నిరోజులుగా ప్రయోగాత్మకంగా వినియోగించి సత్ఫలితాలు వచ్చిన నేపథ్యలో పర్యావరణ హితంగా వీటిని వాడనున్నరు .

వీటితోపాటు త్వరలో పులిహోర కూడా త్వరలో పేపర్ కవర్ లలో అందించనున్నట్టు ఆలయ అధికారులు తెలియజేశారు.

# విజయభాను

## సంపాదకీయం

### మానసిక చైతన్యం కలగాలి

ఉత్తర్రపదేశ్‌లో లైంగిక దాడి బాధితురాలి కుటుంబాన్ని వెంటాడి వేధిస్తున్న తీరు దిగ్భ్రాంతికరంగా ఉన్నది. తమపై ఎమ్మెల్యే లైంగికదాడికి పాల్పడ్డాడని ఉన్నావ్‌కు చెందిన ఒక బాలిక ఆరోపించిన నాటినుంచి ఆమె కుటుంబంపై దాడులు సాగుతూనే ఉన్నాయి. ఆదివారం ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని ఒక ట్రక్కు గుద్దుకోవడంతో ఆ బాలిక బంధువులు, ఈ కేసులో కీల క సాక్షులు అయినట్టి ఇరువురు మహిళలు మరణించారు. బాలిక, ఆమె న్యాయవాది తీవ్రంగా గాయపడ్డారు. ఆమె పక్కటెముకలు, కంటెబొక్క, కాలు, చేయి విరిగిపోవడంతో పాటు ఒళ్ళంతా తీవ్రగాయాలై వెంటిలేటర్‌పై విషమ పరిస్థితిలో ఉన్నది. నెంబర్ ప్లేట్‌పై నల్లరంగు పూసిన ట్రక్కు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడాన్ని బట్టి ఆ బాలికను, ఆమె కుటుంబాన్ని నిర్మూలించడానికి కుట్ర పన్నారని తెలిసిపోతూనే ఉన్నది. తమ కుటుంబాన్ని నిర్మూలిస్తామని నిందితుడి బంధువులు హెచ్చరించినట్టు బాలిక కుటుంబం ఆరోపించింది. అయినా పోలీసులు మొదట సాధారణ ప్రమాదం అన్నట్టుగానే మాట్లాడారు. కానీ ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉండటంతో సీబీఐ దర్యాప్తు చేస్తుందని అంటున్నారు. ట్రక్కు యజమాని రుణం చెల్లించలేకపోవడం వల్ల నెంబర్ ప్లేట్‌ను మలిపేసుకున్నాడని అప్పటికప్పుడు ఒక కథనాన్ని ప్రచారంలో పెట్టారు. ఈ లైంగికదాడి కేసు దేశవ్యాప్తంగా ప్రచారం పొందడంతో బాలిక కుటుంబానికి భద్రతను ఏర్పాటు చేశారు. కానీ ప్రమాదం జరిగినప్పుడు భద్రతా సిబ్బంది ఆమె వెంట లేకపోవడం ఆశ్చర్యకరం. ఉత్తర ప్రదేశ్‌లో గూండాలను నిర్మూలిస్తున్నామని చెప్పుకుంటూ మూడు వేలకు పైగా ఎన్‌కౌంటర్లు జరిపించిన ఘనత ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌ది. రాజకీయాలకు- నేరస్థులకు విడదీయరాని సంబంధం ఉన్న ఉత్తర్రపదేశ్‌లో అండర్ ట్రయల్స్‌ను పట్టుకొని హతమార్చడం వల్ల ఫలితం ఉంటుందా? ఈ నెల 15వ తేదీన ఒక విశ్వహిందు పరిషత్ నాయకుడిని గుర్తుతెలువని వ్యక్తులు కాల్చివేశారు. ఆ మరుసటి రోజే ఒక సమాజ్‌వాది పార్టీ నాయకుడిని ఇదే విధంగా హతమార్చారు. చట్టబద్ధ పాలన లోపిస్తే బలవంతుల రాజ్యం ఏర్పడి, బలహీనులకు భద్రత లోపిస్తుంది. మరి ఆదిత్యనాథ్ ప్రభుత్వం చట్టంతో నిమిత్తం లేనట్టు వ్యవహరించడం వల్ల సామాజిక అసమానతలు ఎక్కువగా ఉన్న యూపీలో సామాన్య ప్రజల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మరి ఆయన పార్టీలోని ఎమ్మెల్యే జరిపిస్తున్న ఈ దాడుల సంగతేమిటి? ఉన్నావ్‌లోని లైంగికదాడికి గురైన బాలిక కుటుంబం ఎదుర్కొంటున్న దౌర్జన్యాలను గమనిస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉంటున్నామా అనే సందేహం కలుగుతుంది. గత ఏడాది- ఈ బాలికకు ఉద్యోగం ఇప్పిస్తామని బీజేపీకి చెం దిన ఎమ్మెల్యే కుల్‌దీప్‌సింగ్ సెంగర్ నివాసానికి తీసుకుపోయారని, అక్కడ ఆమెపై లైంగిక దాడి జరిగిందనేది ఆరోపణ. ఎమ్మెల్యే కుల్‌దీప్ సింగ్‌పైనే లైంగికదాడి జరిపిన ఆరోపణ ఉన్నది. యూపీలో చట్టబద్ధ పాలన ఉంటే, ఆమె ఆరోపణలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగాలె. కానీ మొదట పోలీసులు ఆమె ఫిర్యాదును స్వీకరించడానికే నిరాకరించారు. ఆ తర్వాత దర్యాప్తు సరిగ్గా జరుగకపోగా, బాధితులపైనే దాడులు మొదలయ్యాయి. ఒక దశలో బాధితురాలైన బాలిక, ఆమె తల్లి ముఖ్యమంత్రి నివా సం ముందు ఆత్మాహుతి యత్నం చేశారు. బాలిక తండ్రిని తప్పు డు కేసులో ఇరికించి పోలీసుస్టేషన్‌లోనే ఎమ్మెల్యే బంధువులు తీవ్రంగా కొట్టారు. దీంతో ఆ బాలిక తండ్రి పోలీసుల అదుపులో ఉండగానే ప్రాణాలు కోల్పోయాడు. యూపీలోని బీజేపీ ప్రభుత్వం తమ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోకపోవడాన్ని అలహాబాద్ హైకోర్టు తప్పుపట్టింది. దేశవ్యాప్తంగా విమర్శలు రావడంతో ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది. ఎమ్మెల్యేను అరెస్టు చేసి చేశారు. అయితే ఎమ్మెల్యే జైలులో ఉంటూనే, బయట ఆ బాధితురాలిపైన, ఆమె కుటుంబంపైనా దాడులు చేయిస్తున్నాడు. దీనిని బట్టి రాష్ట్రంలో గూండాలను అంతమొందిస్తామంటున్న ఆదిత్యనాథ్ ప్రభుత్వ నిజాయితీ ఏపాటిదో తెలుస్తున్నది. దేశమంతా గమనిస్తుండగానే నిందితులు ఇష్టారాజ్యంగా సాక్షులను హతమార్చడాన్ని బట్టి యూపీలో బీజేపీ పాలన ఎంత గొప్పగా ఉన్నదో తెలుస్తున్నది. ఎక్కడైనా సామాజిక ఆర్థిక పరిస్థితిని బట్టి నేరాల సంఖ్య, స్వభావం ఉంటాయి. ఉత్తర్రపదేశ్‌లో దౌర్జన్యాలను అరికట్టాలంటే, ప్రజాస్వామిక పాలన ద్వారానే సాధించాలె. సమర్థవంతమైన, నిష్పాక్షికమైన పాలన అందించడంతో పాటు దీర్ఘకాలికంగా అక్కడి సామాజిక- ఆర్థిక పరిస్థితులలో మార్పులు తీసుకురావాలె. కానీ చట్టంతో సంబంధం లేకుండా ప్రభుత్వం కూడా దాడులకు పాల్పడటం సమర్థనీయం కాదు. తాము మూడు వేల ఘటనల్లో కాల్పులు జరిపామని, అందులో 69 మంది నేరస్థులు మరణించారని, 838 మంది గాయపడ్డారని ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ చెప్పుకున్నారు.

## కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో స్పందన కార్యక్రమం

### పిర్యాదులు స్వీకరించిన ఎస్ .ఐ బి.లోకేశ్వరావు



కంచరపాలెం : నేరాల నియంత్రణ విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తామని అని కంచరపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ బి.లోకేశ్వరావు పేర్కొన్నారు .ఈ మేరకు సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సి .ఐ నేతృత్వంతో నిర్వహించిన స్పందన కార్యక్రమం నిర్వహించిన ఆయన పలువురి వద్ద పిర్యాదులు స్వీకరించారు .

పిర్యాదు దారుల పిర్యాదులు స్వీకరించిన ఆయన త్వరిత గతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే స్పందన కార్యక్రమంలో అర్జీలు తీసుకున్న వెంటనే వారికి సీసీటీఎన్ఎస్ ద్వారా రిసిప్టులు అందజేస్తున్నామన్నారు ఎప్పటిలోగా సమస్య పరిష్కరిస్తాం.

తర్వాత ఎవర్ని సంప్రదించాలనే అంశం అందులో ఉంటుందని . ఫిర్యాదుదారుల సెల్‌ఫోన్ నెంబర్‌లు కూడా స్వీకరించి కంట్రోల్ రూం, డయల్ 100 సిబ్బంది ద్వారా సంబంధిత అర్జీదారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారం అయిందా.. లేదా అనే అంశంపై ఆరా తీయడం జరుగుతుందన్నారు . ప్రజలు స్పందన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఈసందర్భంగా ఆయన కోరారు .

## శిరిడి సాయి ఆలయ మండపంకు శంకుస్థాపన



మధురవాడ : మహా విశాఖ మధురవాడ స్వతంత్ర నగర్ లో గల శిరిడి సాయి ఆలయమునందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండపం నిర్మించేందుకు వేద మంత్రాల నడుమ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఉగ్గిన నాగరాజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు మండపం నిర్మించడం జరుగుతుందని అందుకుగాను ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. దాతలు ఎవరైనా సరే ముందుకు వచ్చి ఆలయ నిర్మాణం కొరకు తమ వంతు సహకారాన్ని అందించి ఆలయఅభివృద్ధిలో భాగస్వాములు అవుతారని శ్రీ షిరిడి సాయి ఆలయ కమిటీ ద్వారా కోరుతున్నామని అన్నారు. కార్యక్రంలో ఆలయ అర్చకులు అధికారుల కాళిదాసు, కమిటీ సభ్యులు సునీల్ కుమార్, రమేష్ నాయుడు, ఈశ్వర్ రావు, హరి కృష్ణ, శివ ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జోన్ 1 కి స్పందనలో ఫిర్యాదుల మోత




మధురవాడ : మహా విశాఖ జోన్ వన్ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు వినతి పత్రాలతో క్యూ కట్టారు. జోన్ వన్ పరిధిలో ఉన్న వార్డులలో పలు సమస్యలపై జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకి 29 వినతులు అందాయి. పీఎం పాలెం హెచ్పిసిఎల్ లేఅవుట్ లో ఉన్న పార్కు లో స్ట్రీట్ లైట్ లు వెలగడం లేదని, పార్కు మొత్తం అ పారిశుద్ధ్యం తో దుర్వాసన వెదజల్లుతుందని రాజీవ్ సీనియర్ సిటిజెన్స్ వినతిపత్రం అందించారు. అదేవిధంగా కొమ్మాది జి సి సి లేఅవుట్ లో ఉన్న కాలనీలో అ పారిశుద్ధ్యం తాండవిస్తుందని, మురుగునీటి కాలువలు కు వెళ్లే మార్గం లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుందని, పందుల బెడద ఎక్కువగా ఉందని ఆ కాలనీ వాసులు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం జోనల్ కమిషనర్ బి రాము మాట్లాడుతూ స్పందన లో వస్తున్న వినతులను ఆయా సంబంధిత అధికారులను వెంటనే పరిష్కారమార్గంగా చర్యలు తీసుకోవాలని మరోసారి ఆ సమస్యపై అర్జీదారుడు వినతి పత్రం పట్టుకొని రాకూడదని తీవ్రస్థాయిలో హెచ్చరిం చారు. అదేవిధంగా జీవీఎంసీ కమిషనర్ జి సృజన వీడియో కాన్ఫరెన్స్ లో జోన్ వన్ పరిధిలో ఉన్న సమస్యలపై పలువురు జీవీఎంసీ కమిషనర్ నీ కలిసి వినతి పత్రాలు స్పందనలో అందిస్తున్న వాటిని గమనించి వాటిపై కూడా దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఎప్పటికప్పుడు స్పందన లో వచ్చిన వినతులను పూర్తిస్థాయిలో నెరవేర్చి పెండింగ్ పెట్టకుండా ఉద్యోగులంతా కలిసికట్టుగా పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ దిలీప్ కుమార్, జోన్ వన్ పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ హరి దాసు, టౌన్ సర్వేయర్ చంద్రశేఖర్, వాటర్ సప్లై ఏఇ రత్నాకర్, నాలుగో వార్డ్ వైసీపీ అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన జిల్లా ఉపాధి అధికారిణి కల్పన



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం జిల్లా ఉపాధి కల్పన అధిగారిణి శ్రీమతి విజయలక్ష్మి సందర్శించారు.అందులో భాగంగా పదవ తరగతి చదువుచున్న 28 మంది విద్యార్థిని,విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తీర్ణత అయి ఒరిజినల్ సర్టిఫికేట్ వచ్చిన వెంటనే జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో తప్పనిసరిగా నమోదు చేసుకొని ఆ తరువాత మూడు సంవత్సరములకు ఒక్క సారి రెన్యూవల్ చేసుకోవాలని అదేవిధంగా రెన్యూవల్ కొరకు ఆఫీసుకు రాకుండా ఒక కార్డు వేస్తే సరిపోతుందని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వాలు వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తున్నాయని కావున ఈ అవకాశములు జిల్లా ఉపాధి కల్పన ద్వారా వినియోగించుకోవాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏవియస్.రెడ్డి,రవి మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

## ఇరు ప్రాంతాల అభివృద్ధికి కృషి

### ఉపముఖ్యమంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి సుభాష్



యానాం :ఆంధ్ర ప్రదేశ్ ,యానాం ఇరు ప్రాంతాల అభివృద్ధి కృషి చేస్తానని ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు .ఆదివారం ఉదయం పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ను యానాం లోని ఎర్ర గార్డెన్స్లో మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు .ఈ సందర్భంగా యానం నాయకులు పలువురు ఉప ముఖ్యమంత్రి ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బోస్ మాట్లాడుతూ యానాం ఇంత అభివృద్ధి చెందాలంటే అది అంతయు మంత్రి మల్లాడి కృషియే నని గత 25 సంవత్సరాల యానాం ప్రస్తుతం యానానికి పోలికలు లేవని అన్నారు ఇలాంటి అభివృద్ధి సాధించాలంటే ఎంతో కష్టపడాలని అలాంటి కష్టపడే గుణం మాట్లాడకే ఉందన్నారు .ఏ పని పట్టుకున్న అది సాధించే వరకు పట్టువదలని విక్రమార్కుల మల్లాడి సాధిస్తారన్నారు .ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా నిజాయితీ పట్టుదల ఉండాలన్నారు ఈ రెండు కలిగిన వ్యక్తి మల్లాడి మల్లాడి అన్నారు .అదేవిధంగా నేను ఈ స్థితిలో ఉన్నానంటే మల్లాడి సలహాలు సూచనలు వల్ల నేనని అన్నారు .ఉప ముఖ్యమంత్రిగా రెవెన్యూ మంత్రిగా బాధ్యతలు తీసుకొని మొదటిగా యానం వచ్చి మల్లాడి ని కలవడం సంతోషంగా ఉందన్నారు ఇరు త్రి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు .ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ మా గురువుగారు మల్లాడి కృష్ణారావు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన రాజకీయ జీవితము ను ఆయన పాలనను ఆదర్శంగా తీసుకొని నా నియోజకవర్గాన్ని యానం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు .అంతకుముందు ఉప ముఖ్యమంత్రికి పోలీస్ వందన స్వీకారం పలువురు నాయకులు సత్కారాలు జరిగాయి .ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా యానం నాయకులు పాల్గొన్నారు .

## గ్రేటర్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి

### వైకాపాలోకి చేరిన నీలి రవి



కంచరపాలెం : రానున్న స్థానిక కార్పొరేషన్ ఎన్నికల్లో వై .ఎస్ .ఆర్ పార్టీ విజయానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని వై .ఎస్ .ఆర్ పార్టీ లో నూతనంగా చేరిన నీలి రవి పేర్కొన్నారు . జీవీఎంసీ 37 వార్డ్ కంచరపాలెం జాతీయ రహదారిలో నీలి రవి ఆధ్వర్యములో బారి ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు ఆయన ఆధ్వర్యంలో సుమారు 200 మంది నగర పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరారు .వీరికి రాజ్యసభ సభ్యులు వై .ఎస్.ఆర్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

కార్యక్రమంలో ఎర్ర శ్రీనివాస్ ,పాలకొల్లు రామ్ ఉండ సోమన్న , కె వి రమణ, గుమ్మడి అప్పలరాజు, మహిళా నాయకులు కర్రి లక్ష్మి , అనసూయ , మాణిక్యమ్మ, భారతి తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని హుండీ ఆదాయం 21 రోజులకు రూ.63 లక్షలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు సోమవారం నిర్వహించారు.గడచిన 21 రోజులుకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.63,00429,/-(అరవై మూడు లక్షల, నాల్గు వందల ఇరవై తొమ్మిది రూపాయలు) రాగా బంగారం 36 గ్రాములు,వెండి 675 గ్రాములు,యుఎస్ఏ కరెన్సీ 258 డాలర్లు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ శ్రీలంక రూ.1900/-,హాంకాంగ్ 80 డాలర్లు మరియు ఇతర విదేశీ మారక ద్రవంతో పాటు రద్దయిన కరెన్సీ రూ.4,000/- లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో ఎం.వి.సురేష్ బాబు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి.రమేష్ బాబు,పిఆర్వో తులా.రాముడు,దేవస్థానం అధికారులు,సిబ్బంది, పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు,శ్రీహరి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి 60 రోజుల పాలనలో

# చారిత్రాత్మక నిర్ణయాలు

### మళ్ల విజయప్రసాద్



కంచరపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి 60 రోజుల పాలన సుదీర్ఘంగా ప్రజాసమస్యలు ఎజెండాగా ముందుకు వెళ్తున్నారని వైసీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ పేర్కొన్నారు .ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి 60 రోజుల పాలన దిగ్విజయంగా అయినందుకు గాను పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం వివిద సేవా కార్యక్రమాలు నిర్వహించారు .ఈ నేపథ్యంలో వైసీపీ 36 వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ నమ్మి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో జ్ఞానాపురం వద్ద నున్న మదర్ థెరిసా నిర్మల్ హృదయ్ భవన్ లో వృద్ధులకు పండ్లు ,దుప్పట్లు ,బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్యక్రమానుద్దేశించి మళ్ల విజయప్రసాద్ మాట్లాడారు .ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడీ ఈ 60 రోజుల పాలనలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని ఆ నిర్ణయాలను ప్రతి సామాన్య పౌరుడు స్వాగతించారని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన చేయటానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నార ని , ముఖ్యమంత్రి కోరిన విధంగా ప్రజలు కూడా సహకరించాలని విన్నవించారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 100 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించామన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో రూ.230 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. రాష్ట్రంలో దేవాదాయ శాఖ ఆస్తులు పరిరక్షించటానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దశల వారీగా చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింపజేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరిట చేసిన వేల కోట్ల రూపాయల దోపిడీని అడ్డుకొని రాష్ట్ర ఖజానాలో నిధులు ఆదా చేయడానికి సీఎం అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. అదే విధముగా ఈ ఏడాది

అక్టోబర్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని ముందుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతాయన్నారు . స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ డిసంబర్ లో పూర్తవుతుందని కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు .విజయావకాశాలు ఉన్న నాయకులకు టికెట్లు ఖాయమని స్పష్టం చేసిన ఆయన జీవీఎంసీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో 36 వార్డు వైసిపి అధ్యక్షుడు రత్నాకర్ , వైసీపీ వార్డు నాయకుడు కర్రి రాజేష్ ,జెట్టి కైలాస్ ,దేశెట్టి శ్రీధర్ పల్లా ఎర్ని కుమార్ , రమణమ్మ అధిక సంఖ్యలో మహిళలు స్థానికులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 10 నుండి వనదుర్గమ్మ వారి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై వన దేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మ వారి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు ఈ నెల 10వ తేదీ శ్రావణ శుద్ద దశమి శనివారం నుండి 15వ తేదీ శ్రావణ పౌర్ణమి గురువారం వరకు ఆరు రోజులు శ్రీ వనదుర్గమ్మ అమ్మవారి మహోత్సవాలు నిర్వహించబడతాయి.ఈ ఆరు రోజులు దేవస్థానం ఋత్విక పండితులచే చండీ యాగం నిర్వహిస్తారు.అదేవిధంగా ఈ ఉత్సవముల నందు వనదుర్గమ్మ వారి ఆలయంలో 44 మంది ఋత్వికులతో విశేష పూజలు నిర్వహించబడతాయి.

అదేవిధంగా 15వ తేదీ శ్రావణ పౌర్ణమి సందర్భంగా వనదుర్గమ్మ వారి ఆలయంలో ప్రత్యంగిర హోమ పూర్ణా హుతితో కార్యక్రమాలు ముగుస్తాయి.కావున భక్తులు అందరూ పూజలలో పాల్గొని పూజా కార్యక్రమాలను జయప్రదం చేయాలని దేవస్థానం అధికారులు కోరారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# రక్త నాళముల శస్త్రచికిత్స నిపుణుల సదస్సు



విశాఖపట్నం : వెంకటేశ్వర వాస్క్యూలర్ ఫౌండేషన్ వారి 3వ వార్షికోత్సవం సందర్భ మున ఎవల్యూషన్ వాస్క్యులర్ సొసైటీ వారి ఆధ్వ ర్యములో ఒక రోజు రక్త నాళముల శస్త్ర చికిత్స నిపుణుల సదస్సు స్థానిక హోటల్‌లో జరిగింది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుమారు 250 మంది శస్త్ర చికిత్స నిపుణులు హాజ రయిన ఈ సదస్సుకు ఢిల్లీ గంగారాం హాస్పి టల్ కు చెందిన వీఎస్ భేడీ చైర్మన్ స్థానిక హృద్రోగ రక్త నాళాల శస్త్ర చికిత్స నిపు ణులు లుక్కా హరివదన్ ఆధ్వర్యములో ఈ సదస్సు జరుపబడినది. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రెండు క్రెడిట్ పాయింట్లు ఇచ్చిన ఈ కార్యక్రమములో భారత దేశములో పేరుపొందిన హృద్రోగ రక్తనాళాల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్లు సుబ్రమ్మ నియన్, వివి భాషి, ఉన్నికృష్ణన్, జెయకుమార్, అజయ్ యాదవ్, పి.వి.సత్య నారాయణ, కరుణాకర్ పాధ్, సీబా శంకర్ దలై, ఎలరన్, అభచంద్ర, సతీష్ కుమార్, ఫారూకీ మొదలైన వారు పాల్గొన్నారు. స్థానిక వైద్యులకు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు రక్త నాళాల శస్త్ర చికిత్స నిపుణతలో నూతన వైద్య విధానములు తెలియ చేయడమే కాకుండా విధి విధానములను అభ్యాసం కూడా చేయిం చండం ఈ కార్యక్రమం ప్రత్యేకత ఇది. మన రాష్ట్రానికే ప్రత్యేకం అని హరివదన్ తెలియజేశారు.



నూతనంగా ఎన్నికైన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు వావీలపల్లి సత్య నారాయణ(భాను) ఆధ్వర్యంలో గౌరవ కమిషనర్ జి.సృజనని కలిసి వినతిపత్రం సమర్పించారు. సుమారు 6 నెలలు పెండింగ్‌లో వున్న బిల్లులు వెంటనే చెల్లిం చాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ రెండు, మూడు రోజులలో చెల్లింపులు చేస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి.సత్య నారాయణ, గొంపా చంద్రమౌళి, రాజాన వెంకటరావు, పి.ఎస్.ప్రసాద్, రంథి సాధూ రావు, పి.వి. సత్యం, ఆర్.నరసింగ రావు, సిహెచ్. రాజు, బుల్లిబాబు, కె.నారాయణ రావు, పి.అప్పలరాజు, సనపల వరప్రసాద్, అశ్విని, పి.వి.వి.నాగరాజు, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## కొండకర్లలో తల్లిపాలు వారోత్సవాలు



అచ్యుతాపురం : ప్రతి ఒక్కరు తల్లిపాలు ప్రాముఖ్యత తెలుసు కోవాలని అంగన్ వాడి కార్యకర్తలు బుద్ద హేమ, జి సత్యవేణి అన్నారు. సోమవారం మండలంలో కొండకర్ల గ్రామంలో తల్లిపాలు వారోత్సవాలు సంధర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. బిడ్డ పుట్టిన అరగంట లోపే తల్లిపాలు తాగిం చాలన్నారు. తల్లిపాలులో వ్యాధినిరోధక శక్తి ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము వెంకటలక్ష్మి, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి ఎంపిడిఓ రమేష్‌నాయుడు



సబ్బవరం : ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఎంపిడిఓ రమేష్‌నాయుడు అన్నారు. మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలోని గాంధీ పార్కులో సోమ వారం వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాబూరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ ఆవరణలో మరియు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 53 మొక్కలు నాటారు. అలాగే మండలంలోని స్కూల్‌లో 1,148 ఔషధ మొక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రమేష్‌నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటి వాటిని నాటిన వారే సంర క్షించాలని ఆయన కోరారు. మొక్కలు నాటడం వల్ల భావితరాలు మనుగడకు ఉపయోగపడతాయని, కాలుష్యం నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి ప్రేమసాగర్, ఏపిఓ ఏ.సత్య నారాయణ, పరమేశ్వరరావు, ఉపాధ్యాయ ప్రతినిధి బి.వి రమణ, మరియు ఈసిలు, ఫీల్డు అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలి



అనకాపల్లి : ప్రతి విద్యార్థి ట్రాఫిక్ రూల్స్ మీద ఖచ్చితమైన అవగాహన పెంచుకోవాలని పట్టణ సీఐ తాతారావు సూచించారు. ఇక్కడి గవరపాలెం హైస్కూల్ లో సోమవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు బండి తాళం ఇచ్చే సమయంలో హెల్మెట్ కూడా ఇవ్వాలన్నారు. యువత కూడా ఎంతో అప్రమత్తంగా వాహనాలు నడుపుతూ సిగ్నల్ వ్యవస్థను గౌరవించా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి సూర్య నారాయణ, కాండ్రేగుల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పందనకు 8 ఫిర్యాదులు




అనకాపల్లి : పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 8 ఫిర్యాదులు వచ్చాయని, సిఐ తాతారావ తెలిపారు. ఈ ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కారం జరుగు తుందని ఆయన తెలిపారు.

## స్పందనకు 29 దరఖాస్తులు

దేవరాపల్లి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యల నుంచి29 దరఖాస్తులు అందాయని ఎంపిడిఒ సిహెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు. మండల విశ్వబ్రాహ్మణుల సంఘం వారి సమస్యలపై వినతి పత్రం అందిందన్నారు. అలాగే వాలాబు పంచాయతీలో గ్రామ వాలెంటీర్లను ఎంపికలో అవకతవకలు జరిగాయని మాజీ సర్పంచ్ సోమాన వరలక్ష్మి పై ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా ఎస్టీలకు రిజర్వేషన్లను అమలు కాలేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## గ్రామ వాలంటీర్లకు శిక్షణా తరగతుల్లో, ప్రజలకు సేవచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

### అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో కొత్తవలస పాఠశాలలో సోమవారం అనంతగిరి మండలంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గ్రామవాలంటీర్లకు శిక్షణా తరగతలు జరుగుచున్నవి. ఈరోజు 15 పంచాయతీలలోగల గల 154మందికి 5,6,వ తేదీలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మిగతా 9పంచా యతీలలో గల 84మంది గ్రామ వాలంటీర్లకు 7,8,తేదీలలో శిక్షణ ఇవ్వబడుతుందని ఈ శిక్షణ లో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేస్తూ ప్రజలతో మమేకమై ఉండాలని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, అనంతగిరి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి.కుమార్ తెలిపారు.

## కాలుష్యం నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్వచ్ఛత అంశంపై శోభాయాత్ర




విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన సంద ర్భంగా అన్ని కళాశాలలలో స్వచ్ఛ పరికర్ అనే నినాదంతో వీళ్ళు నిర్వహించబడుతున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక డా లంకపల్లి బుల్లయ్య కళాశాలలో యూజీ కోర్సులు చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రాజెక్టు అధికారి షేక్ గ్సేబాబు స్వచ్ఛత అనే అంశంపై నిర్వహించిన శోభాయాత్రను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి ఎస్ కె చక్రవర్తి గారు ప్రారంభించారు. ఈసందర్భంగా రేసపువానిపాలెం గ్రామంలో స్వశరీర శుభ్రత పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలి. మనం ఆచరిస్తూ ఇతరులు కూడా ఆచ రించే విధంగా స్వచ్ఛత పాటిస్తూ కాలుష్యం నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల ఆధారంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పై గ్రామంలో ప్రతీ ఇంటింటి కీ వెళ్ళి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల మీడియా కోఆర్డినేటర్ పిళ్ళా రమణమూర్తి, అధిక సంఖ్యలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటన్‌ను ఏర్పాటు చేయాలి

అనాపల్లి : గ్రామీణ ప్రాంతాలలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం డిమాండ్ చేశారు. పట్టణంలో కేవలం రెండు ఆధర్ కేంద్రాలు మాత్రమే ఉండడం వలన వికలాంగులు, వృద్దులు, చిన్న పిల్లలతో వచ్చేవారు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు దీనిపై దృష్టిసారించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోన లక్ష్మణ్, సిద్దా గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యతనివ్వండి

### జివియంసి స్పందనకు 202 ఫిర్యాదులు : - కమిషనర్ డా.జి.సృజన

విశాఖపట్నం : స్పందనలో నమోదైన ఫిర్యాదుదారులను సంద ర్శించి ఎన్ని రోజులలో పరిష్కరిస్తారన్నది తెలియజేయాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు తెలియజేయడంతోబాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు. జివిఎంసి ప్రధాన కార్యా లయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 202 ఫిర్యాదులు అందాయి. జివియంసి అదనపు కమిషనర్ (జన రల్) ఎ.వి.రమణి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబం ధించి 115, ఒకటవ జోన్‌కు సంబంధించి 24, మూడవ జోన్‌కు సంబంధించి మూడు, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి 47, ఆరవ జోన్‌కు సంబంధించి 12 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 32, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 5, ఇంజనీరింగ్ విభా గానికి సంబంధించి 43, హార్టి కల్చర్ విభాగానికి సంబంధించి 2, అదనపు కమిషనర్(ఫైనాన్స్) విభాగానికి సంబంధించి రెండు, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 8, యుసిడి విభాగానికి సంబంధించి 6, ఇతరులకు సంబంధించి 104 పిర్యాదులు అందాయి.

### డయల్ యువర్ కమిషనర్‌కు 26 ఫిర్యాదులు

జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్య క్రమానికి 26 ఫిర్యాదులు అందాయి.

జివియంసి కమిషనర్ డా.జి.సృజన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే బాధ్యత గ్రామ వాలంటీర్లదే

### పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్



సబ్బవరం : ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే బాధ్యత గ్రామ వాలంటీర్లదేనని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పేర్కొన్నారు. సబ్బవరం మండలంలో గ్రామ వాలంటీర్ల ఎంపిక ప్రక్రియ జరిగింది. ముందుగా 11 గ్రామాల ఎంపికకు గాను ఒక్కొక్క గ్రామానిక ఆరిపాక పంచాయితీకి 321 మంది నల్లరేగులపాలెం 5, టెక్కలిపాలెం 10, వంగలి 12, ఏపి అగ్రహారం 6, బాటజంగాలపాలెంకు 8, నారపాడు 14 గోకివాడ 12 గాలి భీమవరం, 5 ఇరువాడకు 9 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి సోమవారం మండల పరిషత్ మీటింగ్ హాలులో శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే బాధ్యత గ్రామ వాలంటీర్లదేనని పేర్కొన్నారు. ముఖ్యంగా రేషన్‌కార్డు, పెన్షన్, ఇల్లు లేక పోయినా ప్రజల దగ్గర నుండి దరఖాస్తు స్వీకరించి ప్రభుత్వ కార్యలయాలకు అందజేయాలన్నారు. సేవా దృక్పధంతో పని చేయాలన్నారు. గ్రామ వాలంటీర్లు ఏ ఒక్క చిన్న పొరపాటు చేసినా అది ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. శక్రటరీ వాలంటరు కుమ్మక్కు అయినట్లయితే వెంటనే అధికార్లకు ఫిర్యాదు చేయాలన్నారు. అప్పటికీ ఫిర్యాదు దారునికి స్పందన లేకపోతే సిఎం కార్యాలయానికి టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. అనంతరం పంచాయితీ కార్యాలయంలో రెండు ట్రాక్టర్లును, మండల పరిషత్ ఆవరణలో ఆరు ఆటోలను ప్రారంభించారు. టిడిపి వారు మా ప్రభుత్వం వచ్చి రెండు నెలలు అవకముందే నవరత్న పథకాలు అమలు అయితే ప్రతిపక్షం వారికి పునాదులు కూడా ఉండవని ఆలోచించి మా ప్రభుత్వంపై బురద చల్లడం ప్రారంభించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, వనం అచ్చెంనాయుడు, తుంపాల అప్పారావు, సబ్బవరపు ముత్యాలనాయుడు, ఎస్ నారాయణమూర్తి, కొటాన కోటయ్య, మండల సముద్రం, ధనిమిరెడ్డి శ్రీను, గొర్లె అచ్చెంనాయుడు, సాలాపు వెంకటేశ్వరరావు, శరగడం రాము, కె.రాజు, కర్రా బాబు, కాపుశెట్టి శేషు అధికార్లు ఎంపిడిఓ రమేష్‌నాయుడు, తహశీల్దార్ కె.రమాదేవి, నాగలక్ష్మి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT : VISAKHAPATNAM**
**O.S.869/2018**

Between :
Md. Gul Khan ...Plaintiff
And
Sri. Muddana Damodar Rao ...Defendant

**SUMMONS**

To,
**THE DEFENDANT :**
Sri. Muddana Damodar Rao, S/o.M.Ranga Rao,
Hindu, aged about 53 years, Working as Sr. Asst Loco Pilot,
PF No.07316975, Bill Unit No. 3104-487, Crew Booking Office,
East Coast Railway, Waltair, Visakhapatnam.
Residing at. Jyothi Nagar, 104 Area, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **29-08-2019** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-08-2019 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**

**B. KAVITHA VANI**
**Advocate**
Visakhapatnam
**Cell:9440458294**

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT & SESSIONS JUDGE cum M.A.C.T, AT : VISAKHAPATNAM**
**I.A.1037/2018 in M.O.P.1298/2014**

Between :
S. Armugam ...Petitioner
And
S. Durga Rao and others ...Respondents

**NOTICE**

To,
**Respondent No.3**
Akula Satyanarayana, S/o. Suryanarayana,
R/at. Brahmana Veedhi, Near Kalyana Mandapam,
Hukumpeta, Rajahmundry, East Godavari District. (A.P)
(Driver of Lorry bearing Reg. No. A.H.H. 2436)

Please take notice that the above matter the petitioner filed a petition I.A.1037/2018 in M.O.P.1298/2014 for Restoration of the main petition which was dismissed for default on 31-08-2019 and this Hon'ble Court was pleased to order notice to Respondent No.3 and hence you are hereby requested to appear before the above Hon'ble Court on **27-08-2019 at 10:30 A.M.** in person or through your counsel failing which the matter will be decided in your absence.

**(By Order of the Hon'ble Court)**

**S. RAJESH BABU**
Advocate
Visakhapatnam,
**Cell: 9440633649**

**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM.**
**O.S.23/2019**

Between:
Surabhi Sujatha …Plaintiff
And
L. Sarath Babu & others …Defendants

**SUIT SUMMON**

To,
**Defendants:**
**D-1**: L.Sarath Babu, S/o.Adinarayana, Hindu, aged about 54 years, D.No.39-20-18, Madhavadhara, Visakhapatnam.
**D-2**: P. Gopala Rao, S/o.Late. Krishna Rao, Hindu, aged about 56 years, D.No.44-23-43, Masjid Street,Rly. New Colony, Visakhapatnam.

Take notice that the above named plaintiff has instituted the above suit against all of you for a sum of **Rs.2,93,666/-** with interest and costs. Both of you are hereby summoned to appear in the above Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **19-08-2019 at 10:30 A.M.** in default of your appearance on that day the suit will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)

**ADAPA VENKATESWARA RAO**
Advocate,
# 44-45-35, Narendra Nagar,
Visakhapatnam-16,
**Cell: 9441206458**

**IN THE HON'BLE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.48/2019 in O.S.331/2019**

Between :
Kakarla Govind ...Petitioner/Plaintiff
And
Sri Varaha Lakshmi Narasimha Swamy vari Devasthanam & another ...Respondents/Defendants

**NOTICE**

To,
**R-2 & D-2:**
Smt.Lalitha Kumari,
R/o.Shop No.67,
Simhachalam Hill Top,
Visakhapatnam.

Please take notice that the above I.A. and Suit are filed against you by petitioner / plaintiff for interim relief and permanent injunction and the matter stands posted to **22-08-2019** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-08-2019 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the above Hon'ble Court)**

**P. SRINIVAS**
Advocate
D.No. 45-57-9, Narasimha Nagar,
Akkayyapalem.Visakhapatnam,
**Cell :9848339550**

# వెనుకబాటును జయిద్దాం - అభివృద్ధిని సాధిద్దాం

## రాజుగౌడ్ యాత



ఆంధ్రయూనివర్సిట : బీసీల ఆత్మబంధువు భారత పార్లమెంటులో బీసీ వాయిస్ పెంచిన విజయసాయి రెడ్డి పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టిన రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డికి కృతజ్ఞతాభినందనలు తెలుపుకుంటూ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ల వైఎస్సార్‌సీపీ బిల్లుతోనే సాధ్యమని అదేవిధంగా విశాఖ మేయర్ పదవిని కూడా బీసీలకు కేటాయించినందుకు ధన్యవాదములు తెలుపుతూ బీసీలందరూ వైఎస్సార్ సీపీకి సపోర్ట్ చేసి విశాఖ మేయర్ పీఠాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చే విధంగా కృషి చేస్తామని విశాఖ మేయర్ గా బీసీ వ్యక్తిని గెలిపించుకుంటామని రాజుగౌడ్ యాత తెలిపారు. ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితి అధ్యక్షులు రాజు గౌడ్ యాత ఆధ్వర్యంలో విజయసాయి రెడ్డిని ఘనంగా సత్కరించి మెమొంటో బహూకరించడం జరిగింది. పూలే అంబేద్కర్ ల ఆశయాలు అమలు చేస్తూ భారతదేశంలో సామాజిక న్యాయం అమలు చేస్తున్న ఏకైక సీఎం వైయస్ జగన్.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లకు నామినేటెడ్ పదవుల్లో మరియు నామినేటెడ్ పనుల్లో 50% రిజర్వేషన్లు అమలు చేసే విధంగా ఏపీ సీఎం జగన్ భారతదేశ చరిత్రలో మొట్ట మొదటి సారిగా బడుగు బలహీన వర్గాలు రాజ కీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు గాను ప్రవేశపెట్టారని అదేవిధంగా ఆయా వర్గాల మహిళలకు కూడా 50% రిజ ర్వేషన్లు బిల్లు ప్రవేశపెట్టిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిదని తెలిపారు. బీసీలకు 29%, ఎస్సీలకు 15% ఎస్టీలకు 6% పదవులు పనులు కేటాయించడం హర్షించదగ్గ విషయ మని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ లో 15 వేల కోట్ల బీసీల కొరకు బడ్జెట్ కేటాయించడం హర్షించదగ్గ విషయం.

# నిర్ణీత సమయంలో స్పందన దరఖాస్తులను పరిష్కారం : ఆర్డీవో గోవిందరావు



స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో గోవిందరావు

నర్సీపట్నం : స్పందనలో వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిశీలించి నిర్ణీత గడువు లోపల పరిష్కరించడం జరుగుతుందని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా సోమవారం 58 పిటిషన్లు వచ్చాయి. అధిక సంఖ్యలో భూసంబంధిత సమస్యలు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు తదితరాలపై పిటీషన్లు అందాయి. నర్సీపట్నం ఆర్డీవో ఆర్. గోవిందరావు డివిజన్ స్థాయిలో గల పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి పిటిషన్లను తీసుకొని వారి సమస్యలను సావధానంగా విని, అనంతరం సంబంధిత అధికారులతో ఫోను ద్వారా సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్పందనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి సమస్యల తీవ్రతను బట్టి పరిష్కరించే విధంగా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఇళ్ల పట్టాల కొరకు, గృహాల కొరకు తమ వినతులను అందజేస్తున్నారని, తహాశీల్దార్‌లు పరిశీలించి వాటికి సంబంధించి ఒక రిజిస్టర్‌ను మెయింటైన్ చేసి విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ గైడ్‌లెన్స్ ప్రకారం వెరిఫై చేసి, అర్హులైన లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంటుందన్నారు. కోటవురట్ల మండలం కైలాసపట్నంకి చెందిన పద్మ తన వినతిలో వితంతు పింఛనుకు దరఖాస్తు చేసుకున్నాననీ, రేషన్ కార్డు లేదని, కాబట్టి రేషన్ కార్డు ఇప్పించాల్సిందిగా కోరారు. మాకవరపాలెం తూటిపాల గ్రామానికి చెందిన బి. అప్పలనాయుడు తన ఫిర్యాదులో సర్వే నెంబర్‌లో 311లో గల 0.98 సెంట్ల భూమికి ఈ-పాస్ పుస్తకం ఇప్పించాల్సిందిగా కోరారు. నర్సీపట్నంకు చెందిన సత్యనారాయణ తన ఫిర్యాదులో సర్వేనెంబర్ 171లో గల 200 చదరపు గజాల నివాస స్థలం ఆక్రమణకు గురైందని, తగు చర్యలు తీసుకొని తన స్థలం ఇప్పించాల్సిందిగా కోరారు. పెద్దబడ్డేపల్లికి చెందిన కె.సన్యాసినాయుడు ఎంప్లాయిస్ కాలనీలో 40 సెంట్లు ఖాళీ స్థలంలో అనధికారికంగా కొంత మంది ఆక్రమించుకొని గుడిసెలు వేసుకున్నారని, ఆక్రమణలను తొలగించాల్సిందిగా తమ ఫిర్యాదులో కోరారు. రోలుగుంట మండలం జెపి అగ్రహారం గ్రామ రైతులు ఎస్సార్ ఆర్డర్ 35/50, తేదీ 14.10.1950లో జిల్లా సెటిల్మెంట్ అధికారి పాస్ చేసిన దానిని, రెవెన్యూ అధికారులు ఎస్టేట్ రద్దు చట్టం కింద ఇనాం ఎస్టేట్లో గ్రామం లేదని చెప్పారని, కాబట్టి వారు చెప్పిన దానిని రద్దుకు ప్రతిపాదించాలని ఫిర్యాదు చేశారు. పెదబడ్డేపల్లికి చెందిన తుంపాలరాజు తాను ఆదరణ పథకంలో డిడి రూ. 3000 కట్టానని, ఇంత వరకూ తనకు వస్తువులు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. నక్కపల్లి మండలం చిన్నదొడ్డిగల్లు గ్రామానికి చెందిన ఆ ప్రాంత వాసులు తమ ఫిర్యాదులో 4 ఎకరాల గ్రామ కంఠం భూములలో తాము 20 సంవత్సరాలు నుంచి ఉంటున్నామని, వాటికి 1996లో పట్టాలు ఇవ్వడం జరిగిందని, కొంతమంది ఆక్రమణదారులు వాటిని ఆక్రమించారని తమ స్థలాలను తమకు అప్పగించాల్సిందిగా, తమ సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ప్రీప్రైమరీ ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోండి

### ఆర్డీవోకి ఫిర్యాదు చేసిన అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అప్పలరాజు



ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న అప్పలరాజు

నర్సీపట్నం : ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, ప్రభుత్వ అనుమతి తీసు కోకుండా, నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ అధికారులను ప్రలోభాలకు గురిచేసి, నర్సరీ, ఎల్‌కేజి, యూకేజీ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటీయూసి) జిల్లా అధ్య క్షులు ఎం.అప్పల రాజు డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్య క్రమంలో నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావుకు ఫిర్యాదును అందజేశారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను మౌలిక వసతులు లేకుండా, ఆట స్థలం లేకుండా, తగినంత మంది ఆయాలు లేకుండా, మరుగుదొడ్లు లేకుండా, అగ్గిపెట్టె వంటి గదిలో పాఠశాలలు నిర్వహిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఇంగ్లీష్ మీడియం కూడా అంగన్వాడీ కేంద్రాల్లో ఉందన్నారు. అక్కడే ఐదు సంవత్సరాలలోపు పిల్లలను చదివించాలని కోరారు. ప్రభుత్వ లక్ష్యాలకు విరుద్ధంగా పనిచేస్తున్న పాఠశాలలపై కొరడా ఝులిపించారు అని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో గోవిందరావు స్పందిస్తూ నియోజక వర్గంలోని అందరు ఎంఇఒలకు నోటీస్ పంపించి సమావేశం ఏర్పాటు చేస్తాన న్నారు. సమస్య తీవ్రమైందని, పరిష్కరిం చేందుకు కృషి చేసా్తనన్నారు. ఈ విషయంపై అక్కడే ఉన్న ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణితో మాట్లాడారు.

# విద్య, ఉపాధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### - ఆచరణ ద్వారా ప్రవర్తన మార్చుకుని వ్యక్తిత్వం పెంపొందించుకోవాలి

### - చోడవరంలో నిరుద్యోగ యువత శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే - కరణం ధర్మశ్రీ



నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నాణ్యమైన విద్యతోపాటు, ఉపాధి కల్పించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, యువతీ,యువకులు నైపుణ్యాలు పెంపొందించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణంలో ఈ నెల 10న జరగబోయే ఉద్యోగమేళాలలో పాల్గొనే నియోజక వర్గ యువతకు ప్రత్యేక శిక్షణా తరగతులు సోమవారం నుంచి నిర్వహిస్తున్నారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చాముండేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతీ యువకులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తితో అడుగులు వేయా లన్నారు. మనకున్న అలవాట్లను ఆచరణ ద్వారా ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని వ్యక్తిత్వం పెంపొందించుకోవాలన్నారు. మన సాధించాలనుకునే వృత్తిలో రాణిం చడం ద్వారా ఆర్థికంగా ఎదుగుతూ జీవన ప్రమాణాలు మెరుగు పరచుకోవచ్చని యువతకు సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మొదటిసారిగా చోడవరం నియోజక వర్గంలో ఉద్యోగ మేళా నిర్వహించడంతో పాటు ఉద్యోగం పొందేందుకు అవసరమైన నైపుణ్యానికి ముందుగా యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సింగరావు, పట్టణశాఖ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, వై.సి.పి జిల్లా కార్యదర్శి ఏడువాక సత్యారావు, వై.సి.పి నాయకులు మొల్లి ప్రసాదు, పల్లా అప్పలనాయుడు ,సూరిశెట్టి నాగదుర్గ గోవింద, శరగడం రామకృష్ణ, దాడి వెంకట అప్పారావు,శిక్షణా కార్యక్రమంకు హాజరైన యువతకు మొదటి ప్రాధాన్యత: నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంకు హాజరైన యువతకు ఈ నెల 10న జరగబోయే ఉద్యోగమేళాలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చాముండేశ్వరరావు అన్నారు.

మొదటి రోజు శిక్షణా తరగతుల కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన శిక్షణా అధికారులు హరికుమార్, గౌతమ్, హిమబిందు,సౌమ్య తదితరులు పాల్గొని నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చారు.

# పిఎసిఎస్ సభ్యుల ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న దృశ్యం

గొలుగొండ : చీడిగుమ్మల కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా కసిరెడ్డి సత్యనారాయణ, సభ్యులు ఇటంశెట్టి రామ కృష్ణ, కూండ్రపు శ్రీరామ్మూర్తిలు ప్రమాణ స్వీకారం చేశారు. వైసిపి సీనియర్ నాయ కులు సుర్ల గిరిబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పిఎసిఎస్‌ల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాసే ప్రయత్నం విడనాడాలంటూ తహసీల్ధారుకు వినతి

చోడవరం : కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు సవరణ పేరుతో కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని దీనిని వెంటనే విడనాడాలంటూ మధ్యాహ్న భోజన కార్మికులు ఆశా వర్కర్లు స్థానిక తహసీల్దారు రవికుమార్‌కు సోమవారం వినతి పత్రం అందచేశారు. సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు కుదించడం, వాటిని హరించడం కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కురచా వరలక్ష్మి, బొద్దాన రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి 140 ధరఖాస్తులు, 80 పరిష్కారం



చోడవరం : అనకాపల్లి ఆర్.టి.వో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఆన్‌లైన్ ద్వారా 140 ధరఖాస్తులు రాగా 80 ధరఖాస్లును తక్షణం పరిష్కరించడం జరిగిందని అనకాపల్లి ఆర్.టి.వో అధికారి రవీంద్రనాద్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు ఇతర సమస్యలకు సంబంధించి ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకుంటే పరిష్కరించడం జరుగుతుందని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో పహీముద్ధీన్, మోటారు వెహికల్ ఇనస్పెక్టర్లు బాలాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్లు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

## దొరబాబు




పెద్దాపురం : గ్రామ వాలంటీర్ల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామర్లకోట పీఏసీఎస్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ,ఆర్డీవో కార్యాలయాల సమావేశ మందిరాల్లో మండలంలోని సీబీ దేవం, సిరివాడ, డివిలి, ఆనూరు, చదలాడ, చంద్రమాంపల్లి, తూర్పు పాకల, కాండ్రకోట గ్రామాలకు ఎంపిక చేసిన 223 మందికి గ్రామ వాలంటరీ శిక్షణా తరగతుల కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో దొరబాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలుచేయడానికి ప్రకటించిన 'నవరత్నాల పథకాలను నేరుగా పేద ప్రజలకు అందజేసే కార్యక్రమంలో భాగంగా గ్రామ వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని తెలిపారు. వాలంటీర్లు సేవా దృక్పథంతో ప్రజలకు సేవ చేయవలసి ఉంటుందని తెలిపారు.8 వ తేదీ వరకు జరగనున్న శిక్షణా తరగతులలో క్రమశిక్షణతో శిక్షణ పొంది సందేహాలను నివృత్తి చేసుకుని గ్రామాల్లో వాలంటీర్లు అందించే సేవలతో సత్ఫలితాలు పొందాలని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.రాజకీయాలకు,మతాలకు అతీతంగా పేద ప్రజలకు సేవలందించడానికి కృతనిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ ఆర్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లుగా తమ గ్రామంలో పేద ప్రజలకు సేవలందించడానికి ఎంపిక కాబడిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎ.రమణారెడ్డి మాట్లాడుతూ 5 నుండి 8 వ తేదీ వరకు మండలంలో నియమించిన గ్రామ వాలంటీర్లకు రెండేసి రోజుల చొప్పున గ్రామ వాలంటీర్ల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లకు సంబంధించిన 12 అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకాల అమలులో గ్రామ వాలంటీర్లకు మొదటిప్రాధాన్యత వుంటుందని,వీరి ద్వారా బలహీన వర్గాల వారికి ప్రభుత్వ ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు.సేవా దృక్పథంతో మీరు జన్మించిన స్వస్థలంలోనే సేవలందించడం అదృష్టంగా భావించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి నర్సారావు, కె.రఘుపతి, ఏపీఎం పి.సూర్యనారాయణ, హిమ మహేశ్వరి ప్రసంగించారు.అనంతరం సామర్లకోట సొసైటీ చైర్మన్ దవులూరి దొరబాబు చేతుల మీదుగా గ్రామ వాలంటీర్లకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులు జాతీయగీతం ఆలపిం చారు, ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు ఎంపిడిఓ రమణారెడ్డితో కలిసి శిక్షణ తరగతులను ప్రారంభించి మహాత్మాగాంధీ,డాబి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో ద్వారకాదేవి,ఆర్డబ్ల్యుఎస్ ఎఇ రత్న రాజ్, రిసోర్స్ పర్సన్స్ బిజె కెనెడి, వై.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, నాగేశ్వరరావు, సుహాని, విజయ్ కుమార్, పంచాయతీ సెక్రటరీలు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లి ఎస్సీ కాలనీలో చోరీ

### -ఆందోళనలో బాధితులు
### -పోలీసులు రంగ ప్రవేశం



దేవరాపల్లి : మండల కేంద్రం దేవరపల్లి లోని ఎస్సీకాలనీ శివారులో సోమవారం ఉదయం దొంగలు హల్ చల్ చేశారు. ఈ సంఘటనలో సుమారు పదిహేను వేల రూపాయలు అపహరణకు గురయ్యాయి. స్థానిక ఎస్సై పి.నరసింహ మూర్తి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్సీ కాలనీ శివారులో నండా సన్నిబాబు ఇటీవలే నూతన గ్రహం నిర్మించుకుని కుమారుడు ఎర్నాయుడుకు పెళ్లిచేశాడు సోమవారం ఉదయం ఎప్పటిలాగే ఎవరి పనులు వారు వెళ్లిపోయారు. ఇంతలో సన్నిబాబు ఇంటి తలుపులు బార్లుగా తెరిచి ఉండడాన్ని ఆయన మేనల్లుడు సత్తిబాబు గమనించి ఇటు బంధువులకు, అటు పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి విచారణ ప్రారంభించారు. ఇంటిలో ఉన్న బంగారం, డబ్బులు పోయాయని బాధితులు ఆందోళన చెందారు. చివరకు పోలీసులు, జిల్లా నేర స్థల పరిశోధనా బృందం సున్నంగా పరిశీలించి బాధితుల ఇంట్లో నుంచి పదిహేను వేలు రూపాయలు మాత్రమే కనిపించడం లేదని నిర్ధారించారు. దీంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు సాయంత్రం వరకు విచారణ చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ విచారణలో జిల్లా నేర స్థల పరిశోధన బృందం ఏఎస్సై కేస్ లక్ష్మీనరసింహం, కె.వై .కామేశ్వరరావు ,వేలిముద్రల నిపుణులు అబ్దుల్ రహీం పాల్గొన్నారు

# జర్నలిస్టు పిల్లలకు స్కూల్ ఫీజులలో వంద శాతం రాయతీ ఇవ్వాలని ఎంఈవోకు వినతి



చోడవరం : జిల్లాలోని జర్నలిస్‌ల ఫిల్లలకు స్కూలు ఫీజులలో వంద శాతం రాయతీ ఇవ్వాలని ఏపీడబ్ల్యూజె ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు చోడవరం ఎం.ఈవో పి.అచ్చుతరావుకు సోమవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వైజాగ్ జర్నలిస్ ఫోరంమ్ జిల్లా కలెక్టరుతో చర్చించి, కలెక్టరు నుంచి జారీ చేసిన దృవపత్రాన్ని ఎంఈవోకు అందించి అన్ని పాఠశాలల్లో ఫీజు రాయతీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించి రాయతి కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాష్కరరావు,సి.జె.ఎఫ్ అధ్యక్షులు కోవెల శ్రీను, ఈశ్వరరావు,శ్రీను, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జింక్‌తో భూసారం మెరుగు

మాకవరపాలెం : చౌడు భూముల్లో జింక్ వేయడం వల్ల భూసారం మెరుగుపడుతుందని ఏవో సిహెచ్.చిరంజీవి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే భూసార పరీక్షల ఆధారంగా రైతులకు కార్డులు అందజేశామన్నారు. రైతులు ఈ కార్డులతో పాటు ఆధార్ కార్డులను తీసుకువచ్చి 100 శాతం రాయితీపై అందించే జింక్, జిప్సం పొందవచ్చునన్నారు. వీటిని దమ్ములో వేయడం వల్ల భూసారం మరింత పెరుగుతుందన్నారు.

## భీమిలి జోనల్ కార్యాలయంలో స్పందనకు దరఖాస్తుల వెల్లువ

భీమునిపట్నం: భీమిలి జోనల్ కార్యాలయానికి సోమవారం వివిధ సమస్యలపై ప్రజలు స్పందనలో తమ యొక్క దరఖాస్తులు అందించారు. ఇందులో అధికంగా 34 దరఖాస్తులు హౌసింగ్ విభాగానికి సంబంధించినవని జోనల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు అన్నారు. మూడు దరఖాస్తులు పెన్షన్లు కొరకు అని, ఒక దరఖాస్తు రెవెన్యూ విభాగానికి సంబంధించి అందజేశారని వీటిని పరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ గోవిందరావు అన్నారు.

## సొసైటీకి ఇది డేంజర్ బెల్

**వెంటాడుతున్న బెట్టింగ్ భూతం**

**లఘు చిత్రం లో దాగున్న అంతరార్థం**



కాకినాడ: నేటి యువతరంపై తీవ్ర ప్రభావం చూపుతున్న క్రికెట్ బెట్టింగ్ నిజంగా సమాజానికే డేంజర్ బెల్ లాంటిదని ప్రముఖ మత్స్యకార నాయకుడు, మల్లాది రామారావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు.తూర్పుగోదావరి జిల్లాలోని గొల్లప్రోలు మండలంలో తాటిపర్తి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీఅపర్ణ సమేత శ్రీ నాగేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో జాహ్నవి క్రియేషన్స్ సమర్పించు డేంజర్ బెల్స్ చిత్రాన్ని రాజేంద్రప్రసాద్ క్లాప్ కొట్టి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతరం క్రికెట్ బుకీల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోయి తమ జీవితాలను, తమ కుటుంబాలను పణంగా పెడుతున్నారని ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారన్నారు. కాంత స్వామి,రఘు బాబు, శ్రీనివాస్, ప్రమోద్ కుమార్ ,పడాల రవి, బత్తుల వీరభద్ర రావు ,స్వరూప్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. ముఖ్య అతిథులుగా సత్యం, వీరభద్రరావు, పడాల రవి, ఆకొండి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గ స్థాయి సమావేశం



భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ సబ్బం హరి నాయకత్వంలో భీమిలిలో ఉన్న సబ్బం హరి గెస్ట్ హౌస్ నందు ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్ చార్జ్ సబ్బం హరి మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం లో ప్రజాస్వామ్య వ్యవస్థలో గెలుపు ఓటములు సహజమని పార్టీ ఓటమి చెందిందని నిరోత్సాహం పడవద్దని మీకు నేను అండగా ఉంటానని మనోధైర్యం ఇచ్చారు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని అప్పుడే మనయొక్క సమస్యలు మనం పరిష్కరించగలమని హరి కార్యకర్తలకు సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం మొనార్క్ లా పరిపాలన చేస్తుందని, కేవలం గత ప్రభుత్వం చేసిన పనులు మీద అవినీతి జరిగిందని డబ్బా కొట్టుకోవడమే తోనే సరిపోతోందని అభివృద్ధి కోసం మాట్లాడటం లేదని, నవ్యాంధ్ర ప్రదేశ్ కలల రాజధాని నిర్మాణం గాని, పోలవరం నిర్మాణశీ గాని చేయకుండా 6 కోట్ల ఆంధ్రులను మోసం చేస్తున్నారని, పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని కేవలం వై.ఎస్.ఆర్. పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చేవిధంగా ఉందే తప్ప ప్రజాస్వామ్య పద్ధతిలో లేదని రాబోయే కార్పొరేషన్ మరియు పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందని, మూడు నెలల పరిపాలనలో ప్రజలు విసిగి పోయారని, ఇప్పటినుండే ప్రతీ కార్యకర్త ప్రజలతో మమేకమై ఉండాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.ఎల్.ఎ. కర్రి సీతారాశీ, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, తగరపు వలస డివిజన్ అధ్యక్షులు కొప్పుల రమేష్, పద్మనాభం మండల అధ్యక్షులు కాళ్ళ నగేష్, డి.ఎల్.డి.ఎ. చైర్మన్ గాడు వెంకటప్పుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు బమ్మిడి. ఉమ, మాన్యాల సోంబాబు, గరికిన కింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్ల శిక్షణా తరగతులు ప్రారంభం

భీమునిపట్నం: గ్రామ వాలంటీర్ల శిక్షణా తరగతులు భీమిలీ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. ప్రత్యేకాధికారి సీహెచ్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండలంలోని వాలంటీర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమాలపైన శిక్షకులతో వాలంటీర్ లకు శిక్షణ ఇచ్చారు. దీనిలో భాగంగా స్వచ్ఛ భారత్, మహిళా సంఘాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంతే కాకుండా ప్రతి ఒక్క వాలంటేరు భాద్యతో పని చేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యం పి డి ఓ పి.వెంకట రమణ ఎమ్మార్వో ఈశ్వరరావు , మరియు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రఘులో ఫ్యాకల్టీ డేవలప్‌మెంట్ ప్రొగ్రాం



భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రి లో ఉన్న రఘు ఇన్స్టిట్యూట్ లో ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఎ ఐ సి టి ఇ ద్వారా అప్రూవల్ పొందిన ఫ్యాకల్టీ డేవలప మెంట్ ప్రొగ్రామ్ ని సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం రెండు వారలు వ్యవధి లో వివిధ కళాశాల నుండి వచ్చిన వారికీ శిక్షణా తరగతులు నిర్వహించబడునని, రఘు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరవ అతిథి గా వచ్చిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి ప్రొఫెసర్ విజయ శంకరరావు మాట్లాడుతూ ఎన్ లాగ్ ఇంటి గ్రేటేడ్ సర్క్యూట్ యొక్క అభివృద్ధి వి ఎల్ ఎస్ ఐ డిజైన్ యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. ఈ కార్యక్రమం లో రఘు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ కామేశ్వర రావు, వివిధ కళాశాల అద్యాపకులు పాల్గొన్నారు.

## అంబులెన్సులుకి దారి ఇవ్వాలని అవగాహన

భీమునిపట్నం: అంబులెన్సులుకి దారి ఇవ్వండి ప్రాణాలను కాపాడండి అన్న కార్యక్రమంలో బాగంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు లీలాదర్ తనీష పాటిల్, తనుశ్రీదేవి, డైరెక్టర్ నళిన్ శ్రీవత్సవ్ లు ఒడిస్సా గవర్నర్ డాక్టర్ గణేష్ లాల్, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు లను కలిసి. అంబులెన్సులుకి దారి ఇవ్వకపోవడం వల్ల జరిగే ఇబ్బందులను వివరించారు. ఒడిస్సా గవర్నర్ డాక్టర్ గణేష్ లాల్ తో విద్యార్థులు మాట్లాడుతూ జయిపూర్ ఘాట్ లో జరిగే ప్రమాదాలలో అంబులెన్స్ లు ట్రాఫిక్ లో చిక్కుకు పోవడం వలన ప్రమాదంలో గాయపడిన వారు సరి అయిన చికిత్స అందక ప్రాణాలు కోల్పవడం వంటి సంఘటనలు ఎన్నో జరిగాయని, అలాగే అంబులెన్సు ఏ వ్యక్తి నైనా కేవలం పదిహేను, ఇరవై నిమిషాల్లో ఆసుపత్రికి చేర్చాలి, కాని రోడ్డు మీద వెళ్ళేటప్పుడు క్రమశిక్షణ లేక పోవడం వల్ల, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పుతున్నారని చెప్పారు. ఓక్రిడ్జ్ విద్యార్థులు ఇంత వరకూ పదకొండు వేల మూడు వందల మంది చేత ప్రతిజ్ఞ చేయించామని, ఇంకా లక్షా పదకొండువేల నూట పదకొండు మంది తో ప్రతిజ్ఞ చేయించాలనే లక్ష్యం ఉందని గవర్నర్ కి తెలియజేసారు. గత మూడు నెలలో కాలం లో ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, ఓక్రిడ్జ్ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులకు స్నేహితులకు అంబులెన్సులు కి దారి ఇవ్వడం వలన చేకూరే ప్రయోజనాలను వివరించారు. అవగాహన లో బాగంగా వారు కారు స్టిక్కర్లు, బ్యాడ్జ్ లు పంపిణి చేశారు.

## ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా

## ఈ నెల 7న వామపక్షాల నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

విశాఖపట్నం: జమ్మూకాశ్మీర్ భారత ప్రభుత్వం ప్రత్యేక హోదాను కల్పిస్తున్న ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 7న దేశవ్యాపితంగా నిరసన దినం పాటించాలని వామపక్షాలు ఇచ్చిన పిలుపును జిల్లాలో జయప్రదం చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంటరీ విలువలకు తిలోదకాలిచ్చి కీలకమైన 370 ఆర్టికల్‌ను రద్దు చేయడాన్ని సిపియం ఖండిస్తున్నది. లౌకిక ప్రజాస్వామ్య మరియు రాజ్యాంగ హక్కులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడిలో భాగంగానే ఆర్టికల్ 370 రద్దు, జమ్మూ కాశ్మీర్ రెండుగా విభజన చేసింది. మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న ఆధిపత్య ధోరణివల్ల కాశ్మీర్‌లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే ప్రమాదముంది. ఫెడరల్ స్ఫూర్తిని గౌరవించి జమ్మూ కాశ్మీర్ కు ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని కొనసాగిస్తూ ఆర్టికల్ 370ని పునరుద్దరించాలని, మోడీ ప్రభుత్వం రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య హక్కులమీద చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నది. మోడీ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ ఈ నెల 7న దేశవ్యాపిత నిరసనలకు వామపక్షాలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా జిల్లాలో జరగనున్న నిరసన దినంలో పాల్గొనాలని వామపక్ష, అభ్యుదయ వాదులు, లౌకిక ప్రజాస్వామ్య వాదులకు సిపియం విజ్ఞప్తి చేస్తున్నది.త

## దోమల ఉత్పత్తి, వ్యాప్తిరహిత (నో బ్రీడింగ్) నగరంగా విశాఖపట్నం - కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం: దోమ లు ఉత్పత్తి, వ్యాప్తిరహిత(నో బ్రీడింగ్) నగరంగా విశాఖను తీర్చిదిద్దాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పిలుపునిచ్చారు. కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన సీజనల్ వ్యాధులపై జోనల్ స్పెషల్ ఆఫీసర్స్, వార్డు స్పెషల్ ఆఫీసర్స్‌తో సమీక్షా సమావేశానికి అధ్యక్షతవహించారు.ఈ సందర్భంగా ఆయా వార్డులలో జ్వరాల కేసులు రెండవసారి నమోదైతే కఠినచర్యలుంటాయని హెచ్చరించారు. ఏ ఫిర్యాదువచ్చినా 48 గంటలలోగా ఆ ఫిర్యాదుదారుని సందర్శించి పరిష్కరించగలిగితే పరిష్కరించాలని, పరిష్కారం కానట్లయితే అదేవిషయన్ని నమోదుచేయాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూలపై సర్వయిలెన్స్ నిర్వహిస్తున్న బృందాల పనితీరును ఆయా జోనల్, వార్డు స్పెషల్ ఆఫీసర్స్ పర్యవేక్షించి అదేరోజు సాయంత్రం నివేదికలను పంపించాలని కోరారు. ప్రజలు, ఫిర్యాదుదారులతో గౌరవంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

గత సంవత్సరం కంటే కేసులు తగ్గినా మరింత బాధ్యతా యుతంగా ఏంటి లార్వెల్ ఆపరేషన్స్ నిర్వహించాలని కోరారు.

వార్డు, జోనల్ స్పెషల్ ఆఫిసర్స్ ముందస్తు కార్యాచరణ చర్యలు తీసుకోవాలని పేర్కోన్నారు. ఆరు మెగా ఫాగింగ్ మేషిన్లు, మిని ఫాగింగ్ మేషిన్స్ వినియోగంపై మూడురోజుల కొకసారి కార్యాచరణ, నివేదికలు అందజేయాలని ఆదేశించారు.

పారిశుధ్య కార్మికుల రక్షణ భద్రత కోసం అందజేసే గ్లౌవుజ్‌లు, బూట్లు, ఏప్రాన్లు ఖచ్చితంగా వాడేలా చూడాలని కోరారు.

## హోదా అడిగిన వారే తూట్లు పొడుస్తున్నారు

భీమవరం: జమ్మూకశ్మీర్‌లాంటి సమస్యకు పరిష్కారాలు వెతుకుతున్నప్పుడు.. కాపుల రిజర్వేషన్ సమస్యను పరిష్కరించడం చాలా సులభమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపుల రిజర్వేషన్ జగన్ రాజకీయ కోణంలో చూస్తున్నారు. వ్యక్తిగత కక్షలతో పోలవరం ప్రాజెక్టును ఆపడం సరైనది కాదు. గత ప్రభుత్వ హయాంలో ఏమైనా తప్పులు, అవినీతి జరిగి ఉంటే వాటిని ఎత్తిచూపాలి, అంతేకానీ ప్రాజెక్టులు ఆలస్యం చేయటం సరికాదు. అలాంటి చర్యలు రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తాయి. అవినీతిని వెలికి తీస్తామంటున్న విషయంలో జనం నష్టపోకూడదు. అమరావతిలో పనులు ఆపడం వల్ల విదేశీ పెట్టుబడులపై విశ్వసనీయత పోతుంది. ఇది సరైన నాయకులు చేసే పని కాదు. ఏపీకి ప్రత్యేక హోదా అడిగిన వారే తిరిగి నేడు తూట్లు పొడుస్తున్నారు. నాయకుల్లో ప్రజల్లో ఆవేదన ఉంటేనే హోదా సాధ్యమవుతుంది. తెలంగాణ ప్రజల్లో ఉన్న భావోద్వేగం ఏపీ ప్రజల్లో లేదుఅని అన్నారు. కశ్మీర్ కోసం చాలా మంది రాజకీయ నాయకులు, సైనికులు, పలువురు సామాన్యులు ప్రాణాలను అర్పించారు.

## 398 కేజీలు గంజాయి పట్టివేత

గొలుగొండ: కేడిపేట అల్లూరి పార్కు వద్ద సోమవారం ఉదయం ఐసర్ వ్యాన్‌లో తరలిస్తున్న 398 కేజీల గంజాయిని పట్టుకున్నామని కేడిపేట ఎస్సై భీమరాజు తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు వాహనాల తనిఖీలో భాగంగా సోమవారం ఉదయం అల్లూరి పార్కు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఐసర్ వ్యాన్‌లో 11 మూటలతో ఉన్న గంజాయిని గుర్తించి పట్టుకున్నామన్నారు. దీంతో పాటు గంజాయిని తరలిస్తున్న మహారాష్ట్రకు చెందిన ఫర్మాన్ ఖాన్, తిజరాత్, సబ్రవల్ అనే ముగ్గురు అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి రూ.2570 నగదును పోలీసులు స్వాధీనం చేసుకొని వ్యాన్ సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేశామని ఎస్సై భీమరాజు తెలిపారు.

### సక్రమంగా గ్రామ వాలంటీర్ల బాధ్యత నిర్వహించాలి ఆర్డీవో ఆర్.గోవిందరావు

గొలుగొండ: గ్రామ వాలంటీర్లు సక్రమంగా తమ బాధ్యతను నిర్వహించాలని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు అన్నారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ వాలంటీర్లు ఎంపికైనవారికి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈనెల 8వ తేదీ వరకు 24 పంచాయతీల్లో ఎంపికైన గ్రామ వాలంటీర్లకు అందరికీ శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ తరగతుల్లో గ్రామ వాలంటీర్లు గ్రామాలలో చేపట్టే కార్యక్రమాలను వివరిస్తారన్నారు. ఎంపికైన వాళ్లంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డేవిడ్‌రాజు, ఇఒపిఆర్‌డి ప్రభాకర్‌రావు, వైసిపి మండల నాయకులు చిటికెల భాస్కరనాయుడు, సుర్ల గిరిబాబు, లెక్కల సత్యనారాయణ, రిసోర్స్ పర్సన్‌లు మురుకుర్తి చిట్టయ్య, రామరాజు, తల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ లబ్ధిదారులకు ఇకెవైసి చేయాలి

మాకవరపాలెం: రేషన్ కార్డులో ఉన్న లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని మాకవరపాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజి తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి డీలర్ల సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గని మాట్లాడారు. ప్రభుత్వం నుండి రేషన్ కార్డు దారులకు అందజేస్తున్న సంక్షేమపథకాలు అన్నింటికి ఇకెవైసి తప్పనిసరి అన్నారు. కావున కుటుంబ సభ్యుల ఇకెవైసి వివరాలను వెంటనే సమీపంలోని రేషన్ డీలర్ల వద్దకు ఆధార్ కార్డు తీసుకొనివెళ్లి ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ఇకెవైసి చేయించుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులు అవుతారన్నారు. ఈ సమావేశంలో మండలంలోని రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు తొలగింపులో అంగన్వాడీలకు మినహాయింపు ఇవ్వాలని ధర్నా

నర్సీపట్నం: అంగన్వాడీ సిబ్బందికి రేషన్‌కార్డు తొలగింపులో మినహాయింపు ఇవ్వాలని అంగన్వాడి అసోసియేషన్(ఏఐటియుసి) ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వీరంతా నినాదాలు చేసుకుంటూ ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలలుగా జీతాలు ఇవ్వలేదన్నారు. ఎనిమిది నెలలుగా ఎటువంటి బిల్లులు మంజూరు కాలేదన్నారు. అప్పులు చేసుకునే బాధ నుండి విముక్తి కలిగించాలన్నారు. రాష్ట్ర అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటియుసి)ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ప్రాజెక్టు కార్యదర్శి గడమాల ఆశాజ్యోతి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు చీడిగుమ్మల సత్య, భవాని, శ్రీదేవి, చిన్నారి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. అప్పలరాజు పలు కేంద్రాల నుండి వచ్చిన ఆయాలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని పంపిస్తామని పరిపాలన అధికారి హామీ ఇచ్చారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న బెహర వెంకటరత్నం



విశాఖపట్నం: సోమవారం ఉదయం వీఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ సమక్షంలో టిడిపి 24వ వార్డు జోన్ 3 మహిళాధ్యక్షురాలు బెహర వెంకటరత్నం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకొన్నారు. ద్రోణంరాజు పార్టీ కండువా వేని పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ జగన్ పరిపాలనకు అకర్షుతులై పలువురు పార్టీలో చేరుతున్నారన్నారు. బెహర వెంకటరత్నం మాట్లాడుతూ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షుతులై పార్టీలో చేరుతున్నానని, పార్టీకి బలోపేతానికి మరింత తన వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు.

## విద్యార్థుల్లో దేశ భక్తిని పెంపొందించాలి




విశాఖ సిటీ: జాతీయ జెండా విశిష్టత భావితరాలకు తెలియజెప్పాలనీ రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి అన్నారు. ప్రతీ సంవత్సరంలాగే ఈ స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందుగా ఆగస్టు 14వ తేదీన స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్, హాసిని ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్, విశాఖ ఆటో ఫైనాన్స్ సంయుక్త ఆధ్వర్యంలో వైయస్సార్ సెంట్రల్ పార్క్ వద్ద పదివేల మంది విద్యార్థులతో నిర్వహించబోతున్న జండా ఉంచా రహే హమారా 25,000 చదరపు అడుగుల త్రివర్ణ పతాకం ప్రదర్శన ప్రోమోను వి.విజయసాయిరెడ్డి ఆవిష్కరించడానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశ భక్తిని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందనీ అన్నారు. త్యాగానికి, శాంతికి, పాడిపంటలకు, గుర్తుగా అశోక చక్రంతో జాతీయ జెండా రూపకల్పన జరిగిందని దాని విశిష్టతను విశ్వవ్యాప్తం చేయడానికి చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమనీ తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తెం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి, త్రివర్ణ పతాక విశిష్టత భవిష్యత్తరాలకు తెలియ జేయాల్సిన ఆవశ్యకత ఉందనీ అన్నారు.

విశాఖ ఇంచార్జ్ మంత్రి మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ 25 వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాకాన్ని స్వాతంత్ర్య దినోత్సవానికి ఒకరోజు ముందుగా వేల మంది విద్యార్థులతో ప్రదర్శించడం ఓ బృహత్తర కార్యక్రమమనీ అన్నారు.

వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ జెండా రూపకర్త తెలుగువారు కావడం, మన రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణమని పింగళి వెంకయ్యను స్మరించుకున్నారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం చేయడం అభినందనీయనీ చెప్పారు. మాజీ శాసనసభ్యుడు మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ జండా ఉంచా రహే హమారా కార్యక్రమంలో విశాఖ నగర ప్రజలు, విద్యార్థులు, యువత, పెద్ద ఎత్తున పాల్గొని విశాఖ నగర ఖ్యాతిని పెంచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేటి బసవ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించడానికి తమ సంస్థ గత పదేళ్లుగా కృషి చేస్తుందని అందులో భాగంగానే వైయస్సార్ సెంట్రల్ పార్క్ వద్ద మూడో సారి ఈ జండా ఉంచా రహే హమారా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఏ పి టి ఎస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ షాక్, గడిపే సునీల్ కుమార్, ఎయు అధ్యక్షులు మోకా వినయ్, జిల్లా అధ్యక్షులు లండ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో కాశ్మీర్ అవిచ్ఛిన్న అంతర్భాగమే

- మోడీ.. అభినవ వివేకానంద స్వామి
- ప్రధాని నిర్ణయం హర్షదాయకం
- 370 అధికరణం రద్దు భారతావనకి ఓ వరం..
- విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



రుషికేశ్: విశాఖ శ్రీ శారదా పీఠం శాఖా భవనంలో చాతుర్మాస దీక్ష చేస్తున్న షణ్మతస్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయంపై స్పందిచారు. భారతదేశంలో కాశ్మీరు ఒక అవిచ్ఛిన్న అంతర్భాగంగా సాకరమయ్యేలా ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న 370 అధికరణం రద్దు నిర్ణయం అమోఘమని విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370 రద్దు దేశానికి అత్యంత ఆవశ్యకమని ఆయన అన్నారు. దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడేందుకు అది దోహదపడుతుందని పేర్కొన్నారు. రుషికేశ్‌లో పావన గంగా నదీతీరాన శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు, పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామితో కలిసి చాతుర్మాస్య దీక్ష చేస్తున్న విషయం భక్త ప్రజావళికి విదితమే. కాశ్మీరు సమస్య పరిష్కారం దిశగా సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్ షా వడివడిగా బిల్లును తీసుకురావటం పట్ల శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి సానుకూలంగా స్పందించారు. రుషికేశ్ నుంచే ఇందుకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. మంచుకొండల కాశ్మీరంలో చల్లని తల్లి సరస్వతీ శక్తిపీఠం నెలకొని ఉందని, ఆ అమ్మని దర్శించి తరించేందుకు మోడీ తీసుకున్న నిర్ణయం కోట్లాది భక్తులకు ఎంతగానో ఉపకరిస్తుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. దేశంలోని శక్తిపీఠాలన్నింటినీ సందర్శించే భాగ్యం ఇన్నాళ్లకి దేశప్రజలకు కలిగిందని మహాస్వామి అభిప్రాయపడ్డారు. కాశ్మీరులో సరస్వతీ పీఠం పునరుద్ధరణ జరగాల్సి ఉందని, ఇందుకు భారత సర్కారు పూనుకంటే తమ పీఠం సహాయసహకారాలను అందిస్తుందని తెలియజేశారు. కాశ్మీరుపై చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లుగానే రామ జన్మభూమి విషయంలోనూ వెనువెంటనే ప్రధాని నరేంద్రమోడీ తగు చర్యలు చేపట్టాలని శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి సూచించారు. మోడీ ఆ వైపుగా నిర్ణయాలు తీసుకుంటే భారత జాతి మొత్తం ఆయనకు అండగా నిలుస్తుందని, ఆయనను అభినవ వివేకానంద స్వామిగా కొలుస్తుందని కోరుకున్నారు. గోరక్షణకుగాను చట్టాలను కఠినంగా అమలు చేయాలని అన్నారు. గోవును భారతదేశపు అధికార ఆధ్యాత్మిక చిహ్నంగా ప్రకటించాలని సూచించారు. ఈ తీరున మోడీ పని చేస్తే హిందువులందరూ ఆయనకు ఎప్పటకీ రుణపడి ఉంటారని తెలియజేసారు. కాశ్మీరుపై కేంద్రం చేసిన నిర్ణయం పట్ల నరేంద్రమోడీకి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి అభినందనలు తెలిపారు. మంగళాశాసనాలు అందజేశారు.

# పోర్టులో అమలు చేస్తున్న పరిశుభ్రత అంశాల పరిశీలన

కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ




విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌లో చేపడుతున్న పరిశుభ్రత అంశాలను పర్యక్షించడానికి కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ నుంచి విచ్చేసిన సందీప్ కుమార్ గుప్తా, డైరెక్టర్, ఉమేష్ కుమార్ షా, సెక్షన్ అధికారి పోర్ట్‌ను సందర్శించారు. పోర్ట్‌లో అమలు చేస్తున్న పరిశుభ్రత అంశాలను సోమవారం పరిశీలించారు.

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ డెప్యూటీ చైర్మన్ పి ఎల్ హరనాథ్ మంత్రిత్వ శాఖ అధికారులకు స్వాగతం పలికారు. పోర్ట్‌లో జరుగుతున్న కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోర్ట్‌తో పాటు పోర్ట్ చుట్టూ పక్కల ప్రాంతాల్లో చేస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలను డెప్యూటీ చైర్మన్ వారికి వివరించారు. పోర్ట్‌లో ఉన్న మౌలిక వసతులు సరుకు రవాణాలో తీసుకుంటున్న చర్యలు వివరించారు. పర్యావరణ పరిరక్షణకు పోర్ట్‌లో తీసుకుంటున్న చర్యలను డెప్యూటీ చైర్మన్ వారికి తెలియజేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా పోర్ట్ చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

# ఆంగ్లంలో ఎన్టీఆర్ బయోగ్రఫీ



అమరావతిః ఏపీ గవర్నర్ బిస్వా భూషణ్ హరి చందన్‌ను మాజీ ఐఎఎస్ అధికారి డాక్టర్ లక్ష్మి నారాయణ విజయవాడ రాజ్ భవన్‌లో సోమవారం కలిశారు. లక్ష్మి నారాయణ రాసిన ఎన్టీఆర్ బయోగ్రఫీ - ఇంగ్లీష్ పుస్తకాన్ని గవర్నర్‌కు సమర్పించారు. ఆయన గవర్నర్‌తో సంభాషించి, తెలుగులో ఎన్‌టీఆర్‌పై రాసిన పుస్తకాలు చాలా ఉన్నాయని, ఆయన జీవిత చరిత్రను ఆంగ్లంలో రాయడం ద్వారా, ఆయన గురించి ప్రపంచం అంతా తెలుసుకోగలుగుతారని వివరించారు. డాక్టర్ లక్ష్మి నారాయణ మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు ఎన్టీఆర్ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు, ఆయన ఎన్టీఆర్‌తో తన జ్ఞాపకాలను గవర్నర్‌తో పంచుకున్నారు. గవర్నర్ బిస్వా భూషణ్ హరి చందన్ సోమవారం పలువురిని కలిశారు, ఇందులో రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఎన్జిఓ ప్రతినిధులు ఉన్నారు. వారిలో డిల్లీలో బిజెపి రాష్ట్ర వ్యవహారాల సహ సమన్వయకర్త పియూష్ పి. దేశాయ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ హైమావతి ఉన్నారు. భారతీయ దళిత క్రిస్టియన్ రైట్స్ రాష్ట్ర బాధ్యుడు పరికే వర ప్రసాద్ రావు, అఖిల భారత విద్యార్థి పరిషత్ నేతలు కూడా గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# స్పందనలో ఫిర్యాదులు పరిష్కరించండి

## జిల్లా ఎస్పీ బాబూజీ



విశాఖపట్నంట సోమవారం విశాఖపట్నం జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్.పి., అట్టాడ బాబూజీ స్పందన (పబ్లిక్ గ్రీవిన్స్) భాగంగా భాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 28 ఫిర్యాదులు వచ్చాయి. తక్షణ పరిష్కారం అయ్యే ఫిర్యాదులను జిల్లా ఎస్.పి., పరిశీలించి సంబంధిత అధికారులకు విడియో లైవ్ వీడియో స్ట్రీమింగ్ ద్వారా ఫిర్యాదుదారుల ముందే సంప్రదించి వాటి పరిష్కారాలకై ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 63 (28+35) ఫిర్యాదులు వచ్చాయి. చింతపల్లి పోలీసు స్టేషన్లో హోమ్గార్డుగా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో 2019 ఏప్రిల్ నెలలో చనిపోయిన హోమ్గార్డు వి.సురేష్ కుటుంబానికి జిల్లాలో పనిచేస్తున్న హోమ్ గార్డుల ఒక్కరోజు వేతనం మొత్తం రూ.13, 31, 200 రూల చెక్కును అతని భార్య లలితకు జిల్లా అదనపు ఎస్.పి, పరిపాలన అజిత వేజెండ్ల ఐ.పిఎస్, అందజేశారు. ఈ కార్యక్రమములో అర్.పి.ఎల్. శాంతికుమార్, డి.ఎస్.పి., ఆర్మ్‌డ్ రిజర్వ్, - కె.కె.వి. విజయనాధ్, ఇన్స్‌పెక్టర్, కంట్రోల్ రూమ్ - ఎల్.మన్మధరావు, ఆర్.ఐ., డి.ఎ.ఆర్ తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యంగా పనిచేసి అభివృద్ధి చేయండి



యానాం : సోమవారం కో-ఆపరేటివ్ పబ్లిక్ సర్వెంట్ సొసైటీ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని స్థానిక బళ్లారి వీధిలోని పబ్లిక్ సర్వెంట్ కార్యాలయం దగ్గర కో-ఆపరేటివ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ అయినను ఏ పని అయినా సభ్యులందరూ ఐక్యంగా ఉండి పని చేస్తే అది విజయ పదములో నడుస్తూ అభివృద్ధి చెందుతుందన్నారు .అందువలన ఈ కో-ఆపరేటివ్ పబ్లిక్ సర్వెంట్ సొసైటీ సభ్యులందరూ ఒకరినొకరు బేధాలు లేకుండా కలుపుకొంటూ ఐక్యంగా పనిచేసి సొసైటీని అభివృద్ధి చేయాలన్నారు .ఈ సొసైటీలో ఉన్న సభ్యులందరూ ఆ విధంగా ఐక్యంగా ఉండి సొసైటీ అభివృద్ధి చేయాలన్నారు .సొసైటీలో ఉన్న 540 మంది సభ్యులుగాను 250 మంది సభ్యులకు కు సుమారు 6 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందని ఇంకా సొసైటీ సభ్యుల సంఖ్య పెంచి రుణాలను కూడా పెంచేందుకు ఈ నూతన సొసైటీ సభ్యులు కృషి చేయాలన్నారు .మరో ముఖ్య అతిథి ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా మాట్లాడుతూ యానాంలో ఏ సొసైటీల అయినను అభివృద్ధి పథకంలో నడుస్తున్నాయని అందువలన ఈ కో-ఆపరేటివ్ పబ్లిక్ సర్వెంట్ సొసైటీ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలన్నారు .అనంతరం సొసైటీ అధ్యక్షులు గా పోలిశెట్టి ఆదినారాయణ ,ఉపాధ్యక్షులుగా పీ శ్రీనివాస్ ,కోశాధికారిగా కటికల జయలక్ష్మి డైరెక్టర్లుగా పిల్లి శ్రీనివాస్ ,కే కమలాకర్ నాయుడు ప్రమాణం చేశారు .అదేవిధంగా మంత్రి కమిటీ సభ్యులను సత్కరించారు .కమిటీ సభ్యులు బంతిని ఘనంగా సత్కరించారు .కార్యక్రమంలో ఎస్ పి రచనా సింగ్ .,మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ .,ప్రజా పనుల శాఖ ఈఈ రామదాసు ,కో-ఆపరేటివ్ పరిపాలన అధికారి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు .

# ఆగస్టు 8న కియా కొత్త కారు

- సెల్టోస్ విడుదల!!
- హాజరుకానున్న సీఎం జగన్మోహన్ రెడ్డి..
- అనంతపురం జిల్లా పెనుగొండ ప్లాంటులో కార్యక్రమం..



అమరావతిః ఈనెల 8న మధ్యాహ్నం కియా కంపెనీ తన కొత్తకారు సెల్టోస్‌ను మార్కెట్లోకి విడుదలచేస్తోంది.

ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌ను కియా కంపెనీ ప్రతినిధులు ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నివాసంలో కంపెనీ ఎండీ కూక్ హ్యున్ షిమ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ థామస్ కిమ్ ముఖ్యమంత్రిని కలిసి కొత్త కారు ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఏడాదికి 3 లక్షల కార్లను అనంతపురం జిల్లా పెనుగొండ ప్లాంటుద్వారా ఉత్పత్తి చేయగలమని కంపెనీ ప్రతినిధులు చెప్పారు. భవిష్యత్తులో 7 లక్షల కార్లను తయారు చేసే సామర్థ్యానికి చేరుకుంటామని సీఎంకు వెల్లడించారు. ప్రస్తుతం టర్కీ, స్లొవేకియాలకు ఇంజిన్లనుకూడా ఎగుమతి చేస్తామన్నారు. కియా కొత్తకారు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వైయస్.జగన్ హాజరుకానున్నారు.

# అవినీతిరహిత వ్యవస్థను నిర్మూలించాలి



శ్రీకాకుళం: అవినీతిరహిత వ్యవస్థను నిర్మించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని స్థానిక శాసనసభ్యుడు ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వార్డు వాలంటీర్ల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రకటించినట్టుగా గ్రామవాలంటీర్ల వ్యవస్థను నిర్మించడం జరిగిందన్నారు. నియామక పత్రాలు పొందుతున్న వార్డు వాలంటీర్లందరు నియమనిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేస్తూ ముఖ్యమంత్రి అశయాన్ని, నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన తెలిపారు. ప్రతి వార్డు వాలంటీరు తమకు కేటాయించిన 50 ఇళ్లకు మరియు ప్రభుత్వానికి సందానకర్తగా వ్యవహరించాలని, ప్రతికుటుంబ సభ్యులతోను కలిసిపోయి కుటుంబ పెద్ద కొడుకుగా వ్యవహరించాన్నారు. ప్రతి వార్డు వాలంటీరు ప్రతికుటుంబంలో ఉన్న సభ్యులకు ప్రభుత్వ పథకాలను క్షుణ్ణంగా వివరించి, వాటిని ఎలాపొందాలో తెలియజేయాలన్నారు. వాలంటీర్లందరు అధికారులకు అందుబాటులో ఉండాలని, తెలియని విషయాలను అడిగి తెలుసుకోవాలన్నారు. నియమకపత్రాలు పొందినవారిలో చాలామంది ఎం.ఎ., డిగ్రీ, బి.ఇ.డి., చదివిన వారు కూడా ఉన్నారని, వారు ఈ సర్వీసు చేస్తూనే ప్రభుత్వఉద్యోగం కోసం ప్రయత్నం చేసుకోవచ్చన్నారు. ఏ కుటుంబం నుండైన ఆక్రమముగా డబ్బు వసులు చేస్తున్నారని తెలిస్తే వెంటనే వారిని తొలగిస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వంకు సంబంధించి చాలా పథకాలున్నాయని వాటన్నింటిని ముందుగా వాలంటీర్లు అవగాహన కల్పించుకోవాలన్నారు. ఈ పని చేయడం ఎవరికైన ఇబ్బందులుంటే ఇప్పుడే మానేయవచ్చుననీ, వారిస్థానములో వేరే వారికీ అవకాశం కల్పిస్తామన్నారు. నేను ప్రతి వార్డులోని పర్యటిస్తు ప్రతిఒక్కరిని మీ వాలంటీరు ఎవరని అడుగుతాననీ వారు వెంటనే మీ పేరు చెప్పాలని అన్నారు.ఈ సందర్భంగా వాలంటీర్లకు నియమక పత్రాలు అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి మున్సిపల్ కమీషనర్ దేవకుమార్, అందవరపు వరం, కోణార్క్ శ్రీను, ఎం.వి.పద్మావతి, ఋషి కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com